# మనం

కృష్ణా / గుంటూరు

ఎన్టీఆర్ - బాపట్ల - పల్నాడు

బుధవారం | 6 | మే | 2026 | పేజీలు: 11


## ఫలించిన ఉత్తరాంధ్ర ప్రజలు ఆకాంక్ష

రైల్వే జోన్‌కు గెజిట్ విడుదల చేసిన కేంద్రం

బీజేపీ రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి



వివరాలు మెయిన్‌లో...




4 లో

# ఎస్సీ కుటుంబాల సమీకృత

# ఆర్థిక అభివృద్ధి సమష్టి కృషి

ఎస్సీ కుటుంబాల సమీకృత ఆర్థిక అభివృద్ధికి సమష్టిగా కృషిచేయడం జరుగుతోందని.. సమీకృత ఆర్థిక అభివృద్ధి కార్యక్రమం (ఐఈడీపీ) ద్వారా ముఖ్యంగా ఎస్సీ కుటుంబాల సమగ్ర ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా కార్యక్రమాలు అమలు చేయనున్నట్లు ఎంపీ కేశినేని శివనాథ్, కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, ఎన్ఎస్ఎఫ్డీసీ సీజీఎం సి.రమేష్ రావు అన్నారు. మంగళవారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ఐఈడీపీపై జిల్లా అధికార యంత్రాంగం, నేషనల్ షెడ్యూల్ క్యాస్ట్స్ ఫైనాన్స్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (ఎన్ఎస్ఎఫ్డీసీ) ఆధ్వర్యంలో భాగస్వామ్య పక్షాల సమావేశం జరిగింది.

-విజయవాడ, మనంబ్యూరో

- శిక్షణ, రుణం, మార్కెట్ సహాయంతో ప్రగతి దిశగా పయనం
- తొలి దశలో నందిగామ, తిరువూరు నియోజకవర్గాల్లో ఐఈడీపీ
- దశల వారీగా అన్ని మండలాల్లోనూ అమలుకు కసరత్తు
- ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, ఎన్ఎస్ఎఫ్డీసీ సీజీఎం సి.రమేష్ రావు

# కలలకు రెక్కలు

నందిగామ టాపర్లకు ఎమ్మెల్యే తంగిరాల ఆధ్వర్యంలో విమానంలో హైదరాబాద్ ప్రయాణం.

విద్యా ప్రతిభను తంగిరాల సౌమ్య బడుగు విద్యార్థుల కల నెరవేర్చిన 'కలలకు రెక్కలు' కార్యక్రమం



6 లో



6 లో

## వేసవిలో పశువులకు...

# వరంగా నీటి తొట్టెలు

క్షేత్రస్థాయిలో తొట్టెలను పరిశీలించిన కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

# జనగణన నమోదుకు ప్రజలు తప్పనిసరిగా సహకరించాలి

**పర్యవేక్షకుడు పవన్ కళ్యాణ్**



పామర్రు, మే 05 (మనంన్యూస్): జనగణన నమోదు ప్రక్రియకు ప్రజలు తప్పనిసరిగా సహకరించి తమ వివరాలను సంబంధిత ఏన్యూమరేటర్లు అందించాలని సూపర్వైజర్ గృహ నిర్మాణ శాఖ ఏఈ పెదపూడి పవన్ కళ్యాణ్ కోరారు. పామర్రు పట్టణంలోని 15వ వార్డులో ఇంటింటా జరుగుతున్న జనగణన నమోదు ప్రక్రియను ఆయన మంగళవారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ, జనగణన నమోదు పక్కాగా నిర్వహిస్తూ, ప్రజల నుంచి పూర్తి సమాచారాన్ని సేకరించాలని సిబ్బందిని ఆదేశించారు. జనగణనలో ప్రజలందరినీ భాగస్వాములను చేయాలని సూచించారు. ఈ జనగణన నమోదు పట్ల ప్రజలకు వచ్చే సందేహాలను పవన్ నివృత్తి చేశారు. కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగులు అయిన ఎన్యుమరేటర్లు పాల్గొన్నారు.

# వెటర్నరీ డాక్టర్లకు ఆహ్వానం

**ప్రైవేటు వెటర్నరీ క్లినిక్స్ నిర్వహిస్తున్న అనుభవజ్ఞులు అయినా వెటర్నరీ సర్జన్లను**

**ప్రోత్సహం నగర కమిషనర్**



గుంటూరు నగరపాలక సంస్థ మే 5 (మనం న్యూస్ ప్రతినిధి): గుంటూరు నగరంలో వీధి కుక్కల నియంత్రణ కోసం చేపట్టిన యాంటీ బర్త్ కంట్రోల్ (ఏబీసీ), యాంటీ ర్యాబీస్ వ్యాక్సినేషన్ (ఏఆర్వీ) కార్యక్రమాన్ని వేగవంతం చేయడానికి జీఎంసి ఏబీసి సెంటర్ తో పాటు, గౌరవ వేతనం ప్రాతిపదికన సేవలందించడానికి ఆసక్తి కల్గిన ప్రైవేట్ వెటర్నరీ క్లినిక్స్ నిర్వహిస్తున్న అనుభవజ్ఞులైన వెటర్నరీ సర్జన్లను ఆహ్వానిస్తున్నామని నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ,నగరపాలక సంస్థ ప్రత్యేక అధికారి,జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రస్తుతం జీఎంసి పరిధిలో పొన్నూరు రోడ్డులోని జంతు సంరక్షణ కేంద్రంలో కొనసాగుతున్న వీధి కుక్కల సంతాన నియంత్రణ శస్త్ర చికిత్సలు మరింత ఎక్కువ సంఖ్యలో చేయడానికి గౌరవ వేతనం ప్రాతిపదికన సేవలందించడానికి ప్రైవేట్ వెటర్నరీ క్లినిక్స్ నిర్వహిస్తున్న అనుభవజ్ఞులైన వెటర్నరీ సర్జన్లను ఆహ్వానిస్తున్నామన్నారు.ఆసక్తి గల వైద్యులు గుంటూరు నగరపాలక సంస్థ పబ్లిక్ హెల్త్ విభాగంలోని మెడికల్ హెల్త్ ఆఫీసర్ లేదా వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ (76758 33612)లను సంప్రదించి తమ సమ్మతి మరియు వివరాలను తెలియచేయాలని,అర్హులైన వారికి అవసరమైన సౌకర్యాలు, విధివిధానాలు మరియు ప్రభుత్వ మార్గదర్శకాలపై పూర్తి సమాచారం అందిస్తామని తెలిపారు.

# మూడు రాష్ట్రాల్లో బీజేపీ గెలుపొందడంతో విజయోత్సవ ర్యాలీ లో.ఏపి బిజెపి అధ్యక్షులు పివియన్ మాధవ్



విజయవాడ పశ్చిమ మే 05 (మనం న్యూస్): భవానీపురం సుజనా చౌదరి కార్యాలయం నుంచి విజయోత్సవ ర్యాలీని ప్రారంభించి, పాల్గొన్న పివియన్ మాధవ్. బిజెపి ఏపి అధ్యక్షులు బిజెపి పై నమ్మకం తో ప్రజలు మూడు రాష్ట్రాల్లో పట్టం కట్టారు.మమతా బెనర్జీ నేతృత్వంలోని టీఎంసీ 'రౌడీ పరిపాలన'కు అంతం పలికారు బెంగాల్ ప్రజలు ఇచ్చిన తీర్పు పట్ల దేశవ్యాప్తంగా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.బిజెపి వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ పుట్టిన గడ్డపై, ఒకప్పుడు జనసంఘ్ కేవలం ఒక్క సీటుతో ప్రస్థానాన్ని ప్రారంభించింది అక్కడ బిజెపి సాధించిన విజయం చారిత్రాత్మకం.ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశంలోని దాదాపు 20 రాష్ట్రాల్లో ఎన్డీయే ప్రభుత్వాలు ఉండటం దేశాభివృద్ధికి నిదర్శనం. హిమంత బిశ్వ శర్మ నేతృత్వంలో అస్సాం, పాండిచ్చేరిలో అద్భుత విజయాన్ని సాధించాం బిజెపికి మైనారిటీలు ఓటు వేయరనే అపోహను తొలగిస్తూ, 60% ముస్లిం జనాభా ఉన్న ప్రాంతాల్లో కూడా బిజెపి 63 స్థానాలకు గానూ 40 స్థానాలను కైవసం చేసుకోవడం విశేషం.తమిళనాడులో సూపర్ స్టార్ విజయ్ సాధించిన విజయాన్ని కూడా బిజెపి స్వాగతించింది.అమిత్ షా, సునీల్ బన్సల్ వంటి నాయకుల కృషి, కార్యకర్తల త్యాగాల వల్లే ఈ విజయం సాధ్యమైంది.ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీ రాం, ఎమ్మెల్యే కార్యాలయం ఇంఛార్జి శ్రీ ధర్, బిజెపి రాష్ట్ర కార్యాలయం ఇంఛార్జి ఉప్పలపాటి శ్రీ నివాస్ రాజు, రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్ బాజీ, మైనారిటీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు సయ్యద్ బాషా,ఓబిసి మోర్చ రాష్ట్ర అధ్యక్షుడు రొంగల గోపి శ్రీ నివాస్ పాల్గొన్నారు



# సహకరించిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు

**గుంటూరు ఛానల్**

**ఆధునికీకరణకు రూ.369. 20 కోట్లు మంజూరు**



గుంటూరు: (మనం న్యూస్ ప్రతినిధి) గుంటూరు ఛానల్ ఆధునికీకరణకు రూ.369. 20 కోట్లు మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, స్థానిక ఎమ్మెల్యే బి. రామాంజనేయులు తో కలిసి కేంద్ర గ్రామీణ అభివృద్ధి కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ కార్యక్రమంలో పాల్గొన్నారు. కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ రైతే రాష్ట్రానికి వెన్నెముక అని నిరూపిస్తూ కూటమి ప్రభుత్వం మన గుంటూరు జిల్లా రైతాంగానికి ఉపయోగపడే విధంగా గుంటూరు ఛానల్ ఆధునికీకరణకు రూ. 369.20 కోట్లను మంజూరు చేయడం ఎంతో ఆనందించదగ్గ అంశం. ఈ ఆధునికీకరణ ద్వారా కెనాల్ కు స్లోప్ బండ్స్ ఏర్పాటు చేయబడతాయి. ఉన్న చానల్ను విస్తరింపజేసి సాగు, తాగు నీరును అందజేయడమే ఈ ఆధునికీకరణ ప్రధాన ఉద్దేశం.₹ స్థానిక రైతాంగ సమస్యను అర్థం చేసుకున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గుంటూరు ఛానల్ ఆధునికీకరణ, విస్తరణకు సహకరించారు. ఇక్కడి సమస్యలను ఆధారంగా నేను, ధూళిపాళ్ల నరేంద్ర,రామాంజనేయులు. కలిసి అంచనాలను సిద్ధం చేసి ముఖ్యమంత్రి కి అందజేయడం జరిగింది. గుంటూరు ఛానల్ విస్తరించడం వల్ల ప్రస్తుతం 27 వేల ఎకరాలు ఉన్న ఆయకట్టు మరో 48 ఎకరాల చేరి మొత్తం 75 వేల ఎకరాలకు సాగునీరు అందుతుంది. దాదాపు 60 ఏళ్ల క్రితం నిర్మించిన ఈ కెనాల్ విస్తరణకు ఆధునిక కీర్తనకు సంబంధించి 280 స్ట్రక్చర్లను రీ కన్స్టక్ట్ చేయబోతున్నాము. విస్తరణ వివరించడం వల్ల నాలుగు టీఎంసీల నీళ్లను ఉపయోగించుకునే విధంగా జనాలను రూపొందించబోతున్నాము. ఇలా అధికంగా నీరు పంట భూములు అందడం వల్ల పంట ఉత్పత్తి పెరుగుతుంది, అలాగే భూముల ధరలు పెరిగే అవకాశం ఉన్నాయి. ₹ మొదట్లో మేము పరిశీలించిన తర్వాత కెనాల్ లో కాంక్రీట్ బెడ్ వేయాల్సా అంచనాలు ఉన్నాయి. కానీ చాలాచోట్ల ఆ కాంక్రీట్ బెడ్ వలన కొన్ని సమస్యలు తలుత్నాయని స్పష్టమవుతుంది.అందుకు ప్రత్యామ్నాయంగా కెనాల్ స్లోప్ బండ్ లు ఏర్పాటు చేస్తున్నాము.నాలుగు టిఎంసిలు రావలసిన కెనాల్ నుంచి ప్రస్తుతం 600 క్యూసెక్కులు కూడా తీసుకోలేని పరిస్థితి. స్లోప్ లేకపోవడం,ఉన్న నీరు ఇంకిపోవడం,గుర్రపు డెక్క పెరిగిపోవడం వంటి సమస్యలు ఎన్నో ఉన్నాయి. ఇలా రకరకాల సమస్యలపై అవగాహన లేని గత వైసిపి నాయకుల పాలన వల్ల రైతులకు అందాల్సిన స్థాయిలో నీరు అందకపోవడం వంటి సమస్యలు ఏర్పడ్డాయి. దానికి నీళ్లు కావాలంటే రైతుల తరపున నిలబడే కూటమి ప్రభుత్వం మరో 27 కిలోమీటర్లు అదనంగా విస్తరిస్తూ,రైతులకు నాలుగు టీఎంసీల నీటిని రెండు అందుబాటులోకి తీసుకొచ్చే ప్రయత్నం చేస్తుంది. రైతుల భూములు ధరలు పెరుగుతాయి.రైతులు ఆర్థికంగా కూడా అభివృద్ధి చెందుతారు. సంక్షేమ ఫలాలు ఇస్తూ ప్రభుత్వ ఉద్యోగులకు శాలరీలు ఇస్తూ.ఇన్నీ చేస్తూ కూడా రైతులు గ్రామాల్ని విస్మరించకుండా ఈరోజు ల్యాండ్ ఎక్స్టెన్షన్ కు దాదాపు రూ.70 కోట్లు ఈరోజు మళ్లీ రూ.370 కోట్లు ఛానల్ కి అంటే 450 కోట్లు ఒక పార్లమెంటు సెగ్మెంట్ లోనే కేవలం రైతుల గురించి ఖర్చు పెడుతున్నటువంటి ప్రభుత్వం కూటమి ప్రభుత్వం కాబట్టి దీన్ని కూడా మీరందరూ గుర్తుపెట్టుకోవాలి.₹ మనస్ఫూర్తిగా ఈ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కి అదేవిధంగా నిరంతరం దగ్గరుండి రామాంజనేయులు గారి, ధూళిపాళ్ల నరేంద్ర గారి, లోకేష్ గారి, నేను ఎక్కడున్నా కూడా వీళ్లు అసెంబ్లీలో అవకాశం దొరికినప్పుడల్లా నిమ్మల రామానాయుడు తో,చీఫ్ సెక్రటరీ సాయిప్రసాద్ తోటి అదేవిధంగా చంద్రబాబు నాయుడు తోటి ఈ విధంగా నిరంతరం సంప్రదిస్తూ దీనిని మర్చిపోకుండా చేసి ఈరోజు సాయంత్రం చేయించిన ఎమ్మెల్యేలకు అందరికీ మాతో వర్క్ చేసి గవర్నమెంట్ పంపించినటువంటి ఇంజనీరింగ్ అధికారులకి వ్యవసాయ శాఖ అధికారులకు ముఖ్యంగా మా ఆఫీసుల చుట్టూ తిరుగుతుంది కావాలని కోరుకునే రైతన్నలకి మీ అందరికీ కూడా మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలుపుకుంటూన్నాను.

**ఎమ్మెల్యే రామాంజనేయులు కామెంట్స్...**

రైతులను గుర్తించి ఆలోచించి, రైతులకు ఆసరాగా అన్నదాత సుఖీభవ అందిస్తున్న ముఖ్యమంత్రి మన నారా చంద్రబాబునాయుడు టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే గుంటూరు ఛానల్ ఆధునికీకరణకు సహకరిస్తామన్న ఎన్నికల హామీని నిలబెట్టుకుంటూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మన గుంటూరు జిల్లాకు రూ. 369.20 కోట్లను మంజూరు చేయడం హర్షించదగ్గ విషయం. 1972లో ప్రారంభమైన ఈ కెనాల్ కొన్ని కారణాలవల్ల చిట్టచివరి ప్రాంతాల వరకు నీరు అందించలేక పోయింది. ఆ సమస్యను, రైతాంగం ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని టిడిపి గత హయాంలోని ఇందుకు సంబంధించి పనులను ప్రారంభించాలని టెండర్లు పిలిచారు.కానీ 2019 తర్వాత ఆ టెండర్ లను రద్దు చేసిన వైసీపీ ప్రభుత్వం కెనాల్ పనులను అటకెక్కించింది. అందుకు సహకరిస్తూ కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ చూపిన చొరవ కారణంగా కేంద్ర ప్రభుత్వం నుంచి రీ సర్వే ద్వారా వచ్చిన ఇన్సెంటివ్ లను రాష్ట్ర ప్రభుత్వానికి ఇవ్వడం ద్వారా అందులో కొంత భాగాన్ని గుంటూరు ఛానల్ కు కేటాయింపు చేసుకోవడంలో సఫలీకృతులయ్యారు. దాదాపు 41 గ్రామాలకు మంచినీరు,పల్నాడు నుంచి మరో 9 గ్రామాలు కలిపి 50 గ్రామాలకు తాగునీరు కూడా అందుతున్న ఈ గుంటూరు ఛానల్ ను విస్తరణ కూడా చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం ముందుకొచ్చింది.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఉగ్గిరాల సీతారామయ్య ,నియోజకవర్గ జనసేన సమన్వయకర్త కొర్రపాటి నాగేశ్వరరావు.మండల పార్టీ ప్రెసిడెంట్ మర్రి సాంబయ్య,అఆ వైస్ చైర్మన్ నార్నె బాబు,శ్రీఖ ఉప్పుటూరి సుధ,సర్పంచ్ నార్నె రాజ్యలక్ష్మి తదితర నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులను ఉన్నత స్థానాలకు తీసుకువెళ్లేలా ప్రభుత్వ కీలక నిర్ణయాలు



- **10 వ తరగతి లో ప్రతిభా విద్యార్థులకు ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ ఘన సత్కారం**
- **ప్రతిభ చూపిన విద్యార్థులకు ఎమ్మెల్యే రాజగోపాల్ ఆత్మీయ విందు**

జగ్గయ్యపేట మే 05 మనం న్యూస్ : ప్రభుత్వ పాఠశాలలు కార్పొరేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోవని, ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులను ఉన్నత స్థానాలకు చేర్చేలా ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలను తీసుకుంటుందని శాసనసభ్యులు , తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ అన్నారు.జగ్గయ్యపేట నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి ఇటీవలే విడుదలైన 10వ తరగతి ఫలితాలలో 550కి పైగా మార్కులు సాధించిన ప్రతిభావంతులైన విద్యార్థులకు శాసనసభ్యులు శ్రీ రాం రాజగోపాల్ (తాతయ్య) ఆధ్వర్యంలో వారి నివాసంలో మంగళవారం ఘనంగా అభినందన సభ నిర్వహిం చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాల హెచ్ఎంలు మరియు ఎంఈఓ లతో కలిసి అల్పాహారం ఏర్పాటు చేసి, వారితో కలిసి అల్పాహారం సేవిస్తూ విద్యార్థులతో ప్రత్యేకంగా మాట్లాడి వారు సాధించిన విజయానికి కారణమైన కృషి, భవిష్యత్ లక్ష్యాలు గురించి తెలుసుకున్నారు. విద్యార్థుల ఆసక్తులకు అనుగుణంగా మార్గదర్శకాలు అందించారు. అనంతరం 550కు పైగా మార్కులు సాధించిన 44 మంది విద్యార్థులను దృశ్యాలువాతో సత్కరించి, వారి ఫోటోలతో కూడిన ప్రత్యేక మెమెంటోలు అందజేసి అభినందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ స్ఫూర్తితో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులను ఉన్నత స్థాయికి తీసుకెళ్లే దిశగా ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలు తీసుకుందని తెలిపారు. మెగా డీఎస్సీ ద్వారా 16,000 వేల టీచర్ పోస్టులు భర్తీ చేయడం ద్వారా పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత లేకుండా చేయడం, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం సాధ్యమైందన్నారు. ఈ చర్యల ఫలితంగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలతో పోటీ పడుతూ అత్యుత్తమ ఫలితాలు సాధిస్తున్నారని తెలిపారు. అదేవిధంగా విద్యార్థులకు నాణ్యమైన ఆహారం, మెరుగైన యూనిఫాం, పాఠ్యపుస్తకాలు మరియు క్రీడా మైదానాల వంటి సౌకర్యాలు కల్పించడం ద్వారా వారి అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రత్యేకంగా 100 రోజుల ప్రణాళిక విద్యార్థులలో చదువు పట్ల ఆసక్తి పెంచి, మంచి ఫలితాలు సాధించేందుకు ఎంతో ఉపయోగపడిందని తెలిపారు. ఈ విధమైన సంస్కరణలు తీసుకొచ్చిన విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కి ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరామ్ సుబ్బారావు , మార్కెట్ యార్డ్ చైర్మన్ మల్లెల సీతమ్మ , జగ్గయ్యపేట ఎంఈఓ ఎల్ చిట్టిబాబు, పెనుగంచిప్రోలు వత్సవాయిఎంఈఓలు, పాఠశాలల హెచ్ఎంలు మరియు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.



## అమరావతిలో ఫెడరల్స్ ప్రత్యేక అనుభవ కేంద్రం ప్రారంభం



**గాంధీనగర్, మే 5 మనం న్యూస్:** కార్యాలయాలు, విద్యా సంస్థలు, ప్రభుత్వ సంస్థలకు నాణ్యమైన ఫర్నిచర్ పరిష్కారాలను అందిస్తున్న ఫెడరల్స్ సంస్థ రాజధాని ప్రాంతంలో తమ ప్రత్యేక అనుభవ కేంద్రాన్ని ప్రారంభించింది.ఫెడరల్స్ సంస్థ ఆధ్వర్యంలో ఈ సౌకర్యం ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుందని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కేంద్రాన్ని రాష్ట్ర పురపాలక పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైవైఎఫ్ డైరెక్టర్ ఎన్. విజయ్ శ్రీ రామ్, వైవైఎఫ్ మేనేజింగ్ డైరెక్టర్ విశాల్ సిద్ధార్థ, ఫెడరల్స్ గ్రూప్ అసోసియేట్ డైరెక్టర్ కిరణ్ దీనేష్ చెల్లారం, ఫెడరల్స్ గ్రూప్ డీల్ మేనేజ్మెంట్ - బిజినెస్ హెడ్ నిరంజన్ డి. దేశాయ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫెడరల్స్ గ్రూప్ అసోసియేట్ డైరెక్టర్ కిరణ్ దీనేష్ చెల్లారం మాట్లాడుతూ, తాడేపల్లిలో మా కొత్త ఎక్స్పీరియన్స్ సెంటర్ ద్వారా కార్పొరేట్లు, విద్యా సంస్థలు, స్టార్ట్-అప్స్, పాలసీ నిర్ణయకర్తలు మరియు ప్రభుత్వ రంగ ప్రతినిధులకు మరింత సమగ్ర సేవలు అందించగలమని మేము విశ్వసిస్తున్నాము. ప్రతి ఒక్కరూ తమ అవసరాలను సందర్శించి ప్రత్యక్షంగా అనుభవించే విధంగా ఈ కేంద్రాన్ని రూపొందించాం అని తెలిపారు. అమరావతిలోని ఈ 5,500 చదరపు అడుగుల అనుభవ కేంద్రం, ఫెడరల్స్ కార్యాలయ, విద్యాసంబంధ పరిష్కారాలను పూర్తి స్థాయిలో ప్రదర్శిస్తుంది. ఇందులో ఎర్గోనామిక్ సీటింగ్, సహకార కార్యాలయ ఏర్పాటు, లెర్నింగ్ బెంచీలు, లైబ్రరీ సిస్టమ్స్, ఆడిటోరియం సీటింగ్, శుభ్రమైన కార్యాలయ కాన్సెప్ట్లను ప్రదర్శించే పరిష్కారాలు ఉన్నాయి. నేటి మారుతున్న పని, అభ్యాస సంస్కృతికి అనుగుణంగా రూపొందించిన ఈ కేంద్రం రూపకల్పనలో వినూత్న సాంకేతికత, కార్పొరేట్ అవసరాలు, పాఠశాలల అవసరాలను దృష్టిలో పెట్టుకుని ప్రత్యేకంగా రూపుదిద్దుకున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## వర్షాలు కురవడానికి ముందే ముఖ్యంగా డ్రైన్లు మరియు నిర్మాణాలు పూర్తి చేయాలి నగర కమిషనర్

**గుంటూరు నగర పాలక సంస్థ మే 5 (మనం న్యూస్ ప్రతినిధి):** గుంటూరు నగరంలో వర్షాలకు ముందే నిర్మాణంలోని మేజర్ డ్రైన్ల నిర్మాణం పూర్తి కావాలని, ప్రతి అభివద్ధి పనిలో నిర్దేశిత నాణ్యతా ప్రమాణాలు పాటించాలని,లేకుంటే సంబందిత ఇంజినీరింగ్ అధికారులే భాధ్యత వహించాల్సి వస్తుందని నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ స్పష్టం చేశారు.మంగళవారం నల్లపాడు,హౌసింగ్ బోర్డ్ కాలనీ, జిటి రోడ్,సంతోష్ నగర్ తదితర ప్రాంతాల్లో జరుగుతున్న అభివద్ధి పనులను ఇంజినీరింగ్ అధికారులతో కలిసి కమిషనర్ పరిశీలించి,తగు ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వర్షాలు కురవడానికి ముందే ముఖ్యంగా డ్రైన్ల నిర్మాణ పనులను పూర్తి చేయాలని,అందుకు రోజువారీ ప్రణాళిక సిద్దం చేసుకోవాలని ఏఈ,డిఈఈలను ఆదేశించారు. రానున్న వర్షాకాలం నగరంలో ఏ ప్రాంతం ముంపుకు గురి కాకుండా పటిష్ట చర్యలు తీసుకుంటున్నామన్నారు. నగరంలో జరుగుతున్న అభివద్ధి పనుల్లో నాణ్యతపై పలు ఫిర్యాదులు అందుతున్నాయని, పనుల్లో నాణ్యతను థర్డ్ పార్టీ క్వాలిటి కంట్రోల్ ఏజన్సీతో పాటు,ఇతర ఏజన్సీలతో కూడా తనిఖీ చేయిస్తామన్నారు.డ్రైన్ నిర్మాణ అనంతరం నిర్మాణ వ్యర్ధాలను కాంట్రాక్టరే తొలగించడంతో పాటు లెవలింగ్ చేసిన అనంతరమే బిల్లుల పేమెంట్ కి ప్రాసెస్ చేయాలని స్పష్టం చేశారు. పనులు జరిగే ప్రాంతాల్లో కాంట్రాక్టర్ నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించేలా ఎమినిటి కార్యదర్శులు అక్కడే ఉండాలన్నారు. డ్రైన్లలో పూడిక తీసిన 24 గంటల్లోగా అక్కడి నుండి తొలగించాలన్నారు. అనంతరం పలు ప్రాంతాల్లో పారిశుధ్య పనులను పరిశీలించి, రోడ్ల వెంబడి నిర్మాణ వ్యర్ధాలు ఉండడానికి వీలు లేదని, తొలగించిన తర్వాత ఎవరైనా వేస్తే అపరాధ రుసుం విధించాలని ఇన్స్పెక్టర్లను ఆదేశించారు. పర్యటనలో ఎస్ఈ వెంకటేశ్వరరావు,ఈఈ విష్ణు, డిఈఈ శ్రీనివాస్,ఇంజినీరింగ్, ప్రజారోగ్య అధికారులు, కార్యదర్శులు పాల్గొన్నారు.



# జనవాణిలో ప్రజా సమస్యల వెల్లువ



- **మంగళగిరి జనసేన కార్యాలయంలో అర్జీలు స్వీకరించిన సామినేని**

**ఉదయభాను**

జగ్గయ్యపేట మే 05 మనం న్యూస్: మంగళగిరి లోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహిస్తున్న 'జనవాణి' కార్యక్రమానికి ప్రజలు భారీగా అర్జీలతో తరలివచ్చారు. రాష్ట్రంలోని నలుమూలల నుంచి వచ్చిన బాధితుల నుండి రెండో రోజు మంగళవారం జనవాణి పాల్గొని వారి వినతిపత్రాలను ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను స్వీకరించారు.ఈ సందర్భంగా సామినేని ఉదయభాను ఉదయం నుంచే అర్జీలతో వచ్చిన ప్రజలతో నేరుగా మాట్లాడి, వారి సమస్యలను తెలుసుకున్నారు. అర్జీలు స్వీకరించిన వెంటనే సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో ఫోన్ ద్వారా సంప్రదించి, సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అధికారులను కోరారు. ఈ సందర్భంగా సామినేని ఉదయభాను మాట్లాడుతూ ప్రభుత్వ వ్యవస్థలు విఫలమైన సందర్భాల్లో సామాన్య ప్రజలకు అండగా నిలవాలనే ఆలోచన జనసేన పార్టీ అధ్యక్షులు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ చేపట్టిన 'జనవాణి' కార్యక్రమం ప్రజల్లో విశ్వాసాన్ని పెంచుతోందని సామినేని ఉదయభాను అన్నారు.

## ఉత్తమ మార్కులు సాధించారు...
# సత్కారాలు పొందారు



గుంటూరు, మే 5 (మనం న్యూస్ ప్రతినిధి): పదవ తరగతి పరీక్ష ఫలితాలు విడుదల కావడం..ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులు అత్యుత్తమ మార్కులతో ప్రభంజనం మోగించడం జరిగింది.ఇందులో భాగంగా జిల్లా స్థాయిలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు జిల్లా కలెక్టర్ సత్కరించి అభినందించారు. మంగళవారం ప్రత్తిపాడు నియోజకవర్గం పరిధిలో 10వ తరగతి పరీక్షలలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు గుంటూరు జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ప్రతిపాడు నియోజకవర్గ శాసనసభ్యులు బూర్ల రామాంజనేయులు ఆధ్వర్యంలో సత్కార కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ కె.మయూర్ అశోక్ హాజరయ్యారు.ఈ సందర్భంగా శాసనసభ్యులు బూర్ల రామాంజనేయులు మాట్లాడుతూ జీవితంలో అత్యంత క్రియాశీలకమైన దశ పదవ తరగతి అన్నారు.పదవ తరగతిలో చక్కని విద్యాబుద్ధులు నేర్చుకుని ఉత్తమ మార్కులు సాధించడం గొప్ప విషయమని అభినందించారు.ఇదే స్ఫూర్తి, పట్టుదల భవిష్యత్తు చదువులకు కూడా ఉండాలని ఆయన సూచించారు. పట్టుదల, క్రమశిక్షణ, అంకితభావం ఉంటే సాధించలేనిది ఏదీ లేదని అన్నారు.జీవితం మీ చేతిలోనే ఉందని ఆయన చెప్పారుఒక లక్ష్యం ఏర్పాటు చేసుకుని దాన్ని సాధించుటకు తపనతో కృషి చేయడం వలన విజయం సాధిస్తారని అన్నారు. భవిష్యత్తులో మంచి విజయాలు సాధించి తల్లిదండ్రులకు, గురువులకు ఆ ఫలితాలు అందజేయాలని, వారిలో ఆనందాన్ని నింపాలని అన్నారురాష్ట్ర ప్రభుత్వం నారా లోకేష్ ఆధ్వర్యంలో విద్యాశాఖను సమున్నత స్థాయికి తీసుకు వెళ్ళుటకు కృషి చేస్తుందన్నారు. పాఠశాలలో అన్ని మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందని, ఉన్నత విద్యావంతులు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఉన్నారని చెప్పారు.కార్పొరేటు పాఠశాలలకు ఏమాత్రం తీసిపోని విధంగా ప్రభుత్వ పాఠశాలలను రూపకల్పన చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. అందులో భాగంగానే మంచి పౌష్టిక ఆహారాన్ని అందించడం జరుగుతుందని,పదవ తరగతికి వంద రోజుల ప్రణాళికను అమలు చేసి చక్కని ఫలితాలు పొందుటకు కృషి చేయడం జరిగిందని చెప్పారు. ఉత్తమ మార్కులు సాధించడంతోపాటు భవిష్యత్తులో ఉన్నతంగా స్థిరపడాలని భావిభారత పౌరులకు ఆదర్శంగా ఉండాలని సూచించారు.జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ మాట్లాడుతూ విద్యార్థులు మంచి నడవడికని అలవరుచుకోవాలన్నారు. కష్టేఫలి సిద్ధాంతాన్ని నమ్ముకొని కృషి చేయాలని తద్వారా ఫలితాలు వస్తాయని అన్నారు. శత శాతం ఫలితాలు సాధించిన పాఠశాలకు అభినందించారు. భవిష్యత్తులో ఉన్నత స్థితికి చేరాలంటేప్రణాళికలతో విద్యను అభ్యసించి నిర్దేశించుకున్న లక్ష్యాలను ఎలా చేరుకోవాలో మెలుకువలు తెలుసుకోవాలన్నారు. గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ కె.మయూర్ అశోక్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో అన్ని ఉచితంగా అందించడంతోపాటు అద్భుతమైన మౌలిక సదుపాయాలు ఉన్నాయని అన్నారు. ఒత్తిడి లేని విద్యను అందించడం జరుగుతుందని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి వి.జ్యోతి బసు,తదితరులు పాల్గొన్నారు.



శిక్షణ, రుణం, మార్కెట్ సహాయంతో ప్రగతి దిశగా పయనం

తొలి దశలో నందిగామ, తిరువూరు నియోజకవర్గాల్లో ఐఈడీపీ

దశల వారీగా అన్ని మండలాల్లోనూ అమలుకు కసరత్తు

ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, ఎన్ఎస్ఎఫ్డీసీ సీజీఎం సి.రమేష్ రావు

# ఎస్సీ కుటుంబాల సమీకృత ఆర్థిక అభివృద్ధి సమష్టి కృషి



(విజయవాడ, మనం బ్యూరో): ఎస్సీ కుటుంబాల సమీకృత ఆర్థిక అభివృద్ధికి సమష్టిగా కృషిచేయడం జరుగుతోందని.. సమీకృత ఆర్థిక అభివృద్ధి కార్యక్రమం (ఐఈడీపీ) ద్వారా ముఖ్యంగా ఎస్సీ కుటుంబాల సమగ్ర ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా కార్యక్రమాలు అమలు చేయనున్నట్లు ఎంపీ కేశినేని శివనాథ్, కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, ఎన్ఎస్ఎఫ్డీసీ సీజీఎం సి.రమేష్ రావు అన్నారు.మంగళవారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ఐఈడీపీపై జిల్లా అధికార యంత్రాంగం, నేషనల్ షెడ్యూల్ క్యాస్ట్స్ ఫైనాన్స్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (ఎన్ఎస్ఎఫ్డీసీ) ఆధ్వర్యంలో భాగస్వామ్య పక్షాల సమావేశం జరిగింది. ఎంపీ కేశినేని శివనాథ్, జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశతో పాటు ఎన్ఎస్ఎఫ్డీసీ చీఫ్ జనరల్ మేనేజర్ సి.రమేష్ రావు, డీజీఎం అమిత్ భాటియా తదితరులు హాజరైన ఈ సమావేశంలో ఎస్సీ కుటుంబాల సామాజిక, ఆర్థిక అభివృద్ధికి అందుబాటులో ఉన్న పథకాలు, వాటిని సద్వినియోగం చేసుకునేలా అందించాల్సిన ప్రోత్సాహంపై చర్చించారు. స్పెషల్ సెంట్రల్ అసిస్టెన్స్, ప్రభుత్వ రంగ బ్యాంకులు, ఎన్బీఎఫ్సీ-సూక్ష్మ రుణ సంస్థలు, సహకార సొసైటీలు, సహకార బ్యాంకుల ద్వారా అమలయ్యే పథకాలకు సంబంధించి ఎన్ఎస్ఎఫ్డీసీ అధికారులు వివరించారు. ఎన్ఎస్ఎఫ్డీసీ.. కేశినేని ఫౌండేషన్ భాగస్వామ్యంతో తొలిదశలో నందిగామ, తిరువూరు నియోజకవర్గాల్లో ఐఈడీపీ అమలు చేయనున్నట్లు తెలిపారు. తర్వాత జిల్లాలోని అన్ని మండలాల్లో ఈ కార్యక్రమాన్ని అమలు చేయనున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్, స్త్రీ నిధి, ఏపీఎస్ఎఫ్సీ, భాగస్వామ్య ప్రభుత్వ రంగ బ్యాంకుల ద్వారా రాయితీ రుణాలు అందించడం ద్వారా ఎస్సీ కుటుంబాలకు అవసరాల ఆధారంగా జీవనోపాధి కార్యక్రమాలను ప్రోత్సహించడం సమీకృత ఆర్థిక అభివృద్ధి కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం మొదటి దశలో కేశినేని ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్లోని ఎన్ఐఆర్డీలో శిక్షణ పొందిన సుమారు 100 మంది ఎస్సీ మహిళలకు రుణ అనుసంధానం కల్పించడం జరుగుతుందన్నారు. ఎన్ఎస్ఎఫ్డీసీ సీజీఎం సి.రమేష్ రావు మాట్లాడుతూ.. ఇంకా ఐఈడీపీ మొత్తం వ్యయం రూ. 20 కోట్లు కాగా, సుమారు 2000 మంది ఎస్సీ లబ్ధిదారులకు యూనిట్కు సగటున రూ. లక్ష చొప్పున రుణం అందించబడుతుందని పేర్కొన్నారు. అదేవిధంగా ఐఈడీపీ ద్వారా ప్రత్యేకంగా పారిశ్రామిక సామర్థ్యాభివృద్ధి, సంప్రదాయ కళాకారుల అభ్యున్నతి జీవనోపాధి కార్యక్రమం కింద బ్రాండ్ అభివృద్ధి, మార్కెటింగ్ సహాయం వంటి పలు చర్యలు ఉంటాయన్నారు. వీటికి అదనంగా సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే ఎగ్జిబిషన్లు/ప్రదర్శనల్లో లబ్ధిదారులు పాల్గొనడం కూడా ఇందులో భాగంగా ఉంటుందని వివరించారు.కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ పశు సంవర్థక, ఉద్యాన రంగాల్లో అభివృద్ధికి పుష్కల అవకాశాలు ఉన్న నేపథ్యంలో ఈ రంగంలో ఏ2 మిల్క్, ది గోట్ ట్రస్ట్ ద్వారా వినూత్న ప్రాజెక్టుల అమలుకు కృషిచేస్తున్నట్లు తెలిపారు. పీఎం ఫార్మలైజేషన్ ఆఫ్ మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ (పీఎంఎఫ్ఎంఈ) పథకం కింద కూడా లబ్ధిపొందేందుకు లబ్ధిదారులను గుర్తించి శిక్షణతో పాటు రుణ మద్దతు, మార్కెటింగ్ సహకారం అందించి ఎస్సీ కుటుంబాల అభివృద్ధికి కృషిచేయనున్నట్లు తెలిపారు. సమావేశంలో జిల్లా పరిశ్రమల అధికారి ఎం.మధు, ఎల్డీఎం కె.ప్రియాంక, పశు సంవర్థక అధికారి డా. ఎం.హనుమంతరావు, ఉద్యానశాఖ అధికారి పి.బాలాజీ కుమార్, డీఆర్డీఏ పీడీ ఏఎన్వీ నాంచారరావు, ఎస్సీ కార్పొరేషన్ ఈవో పీటీ సెల్వి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అధిక లోడ్ వాహనాలపై పోలీసుల కొరడా

- రూల్స్ ఉల్లంఘించిన ట్రక్కులకు జరిమానా
- వాహనదారులకు హెచ్చరిక



ఇబ్రహీంపట్నం, మే5(మనం న్యూస్): ఇబ్రహీంపట్నం పరిధిలో అధిక లోడ్తో, నిబంధనలు పాటించకుండా సంచరిస్తున్న వాహనాలపై పోలీస్ శాఖ కఠిన చర్యలు చేపట్టింది. ఆర్ఐ కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో రూల్స్ ఉల్లంఘించిన ట్రక్కులు, లారీలను గుర్తించి జరిమానాలు విధించారు. అలాగే పట్టా (లోడ్ సెక్యూరింగ్ కవర్) లేకుండా ప్రయాణిస్తున్న వాహనాలను నిలిపివేసి, పట్టా కట్టించిన తరువాతే వెళ్లనిచ్చారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, రహదారి భద్రతతో పాటు రోడ్ల పరిరక్షణ కోసం ఈ చర్యలు చేపట్టినట్లు తెలిపారు. అధిక లోడ్తో వాహనాలు నడపడం ప్రమాదకరమని, ఇటువంటి ఉల్లంఘనలకు భవిష్యత్తులో మరింత కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించి, సురక్షితంగా ప్రయాణించాలని సూచించారు.

# జలధార - జల హారతితో భూగర్భ జలాలు పెరగాలి

- జిల్లా కలెక్టర్ సి.యం.సాయి కాంత్ వర్మ



గుంటూరు, మే 5 : (మనం న్యూస్ ప్రతినిధి) : జలధార - జల హారతి కార్యక్రమంతో జిల్లాలోభూగర్భ జలాలు పెరగాలని జిల్లా కలెక్టర్ సి.యం.సాయి కాంత్ వర్మ అన్నారు.జలధార - జల హారతి కార్యక్రమంపై మంగళవారం సంబంధిత అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు.వంద రోజుల కార్యక్రమంలో భాగంగా ఎంపిక చేసిన పనులు నీటి వనరుల నిల్వలు పెంచడానికి,నీటిని సంరక్షించడానికి, సాగు నీటి వ్యవస్థ బలోపేతం కావడానికి తోడ్పడాలన్నారు.ప్రతి మండలంలో చిన్న నీటి తరహా చెరువులు, వాటికి సంబంధించిన ఫీడర్ కాలువలను పూర్తిగా పునరుద్ధరించుటకు ప్రత్యేకంగా దృష్టి సారించాలన్నారు.గత ఆరు నెలల్లో భూగర్భ జలాలు, ప్రస్తుత భూగర్భ జలాలు విశ్లేషించి వర్షపాతం తక్కువగా ఉండే అవకాశం ఉన్న మండలాల్లో భూగర్భ జలాల స్థాయిని పెంచేందుకు జలధార జలహారతి కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని సూచించారు.ఫీడర్ కాలువల పునరుద్ధరణ పనులను ఉపాధి హామీ పథకం కింద వేతనదారుల ద్వారా చేపట్టాలని అన్నారు. కాలువలపై ఆక్రమణలు,కాలువలు మూసుకుపోవడం, లేదా పంటలు వేసి వాటిని వినియోగించడం వంటి అంశాలు ఉంటే వెంటనే గుర్తించి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి నీటి బొట్టును ఒడిసి పట్టాలని, ఫీడర్ కాలువలను పూర్తిగా పునరుద్ధరించి భూగర్భ జలాలు పెంచాలని అన్నారు. గొలుసుకట్టు చెరువులపైనా శ్రద్ధ వహించాలని స్పష్టం చేశారు. ఇప్పటికే మంజూరు చేసిన పనులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టి పూర్తి చేయాలని తద్వారా వర్షాలు కురిసే సమయంలో మంచి ఫలితాలు సాధించగలమని,అనుకున్న లక్ష్యాలు నెరవేరుతాయని చెప్పారు.

# ట్రాఫిక్ ఆర్ఐ కృష్ణను కలిసిన శ్రీరామ ఆటో స్టాండ్ యూనియన్ సభ్యులు

**▶▶ షరతులతో అనుమతి**

**▶▶ ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా నడపాలని సూచనలు**

ఇబ్రహీంపట్నం, మే 05 (మనం న్యూస్): ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం ఫెర్రీ రోడ్లో పనిచేస్తున్న శ్రీరామ ఆటో స్టాండ్ యూనియన్ సభ్యులు మంగళవారం ట్రాఫిక్ ఆర్ఐ కే. కృష్ణను కలిసి తమ సమస్యలను వివరించారు. గత కొన్ని సంవత్సరాలుగా ఫెర్రీ లాంచి రేవుకు ప్రజలను రవాణా చేస్తూ జీవనం కొనసాగిస్తున్నామని, తమకు ఉపాధి కల్పించాలని యూనియన్ సభ్యులు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఆర్ఐ కృష్ణ మాట్లాడుతూ, ట్రాఫిక్కు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆటోలను ఒక్కొక్కటి సీరియల్లో నిలిపి నిర్వహించాలని సూచించారు. అలాగే ఎటువంటి గొడవలకు తావు లేకుండా, ఇతర తోపుడు బండ్లు లేదా అనధికార వాహనాలు నిలపకుండా జాగ్రత్తలు తీసుకోవాలని



షరతులతో కూడిన అనుమతులు జారీ చేశారు. యూనియన్ అధ్యక్షుడు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, ట్రాఫిక్కు ఎటువంటి అంతరాయం కలగకుండా నిబంధనలు పాటిస్తామని హామీ ఇచ్చారు. అవసరమైనప్పుడు పోలీసులకు సహకరిస్తామని తెలిపారు. ట్రాఫిక్ ఆర్ఐ కృష్ణకు యూనియన్ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ ఆటో స్టాండ్ యూనియన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి



**▶▶ ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా**

పామర్రు, మే 05 (మనం న్యూస్): ప్రభుత్వ వైద్యశాలలకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. సామాజిక ఆరోగ్య కేంద్రంను మంగళవారం ఆకస్మిక తనిఖీని ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సిహెచ్సి సిబ్బంది పనితీరు, ల్యాబ్ పరికరాలు, రిజిస్టర్ల వెరిఫికేషన్, సిబ్బందికి ఉన్న సౌకర్యాలు అన్నింటినీ సమీక్షించారు. వైద్యులను రోగులతో స్నేహపూర్వకంగా మెలగాలని సూచించారు. రోగుల అభిప్రాయాలు అడిగి తెలుసుకుని ఏమైనా సమస్యలు ఉంటే మా దృష్టికి తీసుకురావాలని వెంటనే పై అధికారులతో మాట్లాడి మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని భరోసా ఇచ్చారు. ప్రతి ఒక్కరికీ నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని తెలియజేశారు.

వేసవి కాలంలో రోగులు అధిక ఉష్ణోగ్రతల వలన ఇబ్బందులు పడకుండా త్వరలోనే మార్గదర్శుల సహకారంతో P4 పథకం ద్వారా ఎయిర్ కండిషనర్ ను అందజేస్తానని సిబ్బందికి తెలియజేశారు. నూతనంగా నిర్మిస్తున్న ఇఎఐ భవన నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, సీనియర్ నాయకులు, కూటమి నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.


# విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రత్యేక దృష్టి



**▶▶ చేపట్టిన చర్యలు తో ఉత్తమ ఫలితాలు**

**▶▶ ప్రతిభ చూపిన పదవ తరగతి విద్యార్థుల అభినందన సభలో తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు తొండెపు దశరథ జనార్ధన్**

జగ్గయ్యపేట మే 05 మనం న్యూస్: విద్యాశాఖ మంత్రిగా నారా లోకేష్ బాధ్యతలు తీసుకున్న నాటి నుంచి రాష్ట్రంలో విద్యా ప్రమాణాల మెరుగు, పాఠశాలల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టారని పదవ తరగతిలో వందరోజుల ప్రణాళిక అమలు చేసి ఉత్తమ ఫలితాలు రాబట్టడంతో లోకేష్ బాబు విజయం సాధించారని జయప్రద ఫౌండేషన్ చైర్మన్, తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు తొండపు దశరథ జనార్ధన్ అన్నారు. 10వ తరగతి పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించిన జగ్గయ్యపేట, వత్సవాయి, పెనుగంచిప్రోలు, నందిగామ రూరల్ మండలం పరిధిలోగల ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలలలో గల ప్రథమ, ద్వితీయ,తృతీయ శ్రేణి స్థానాలు సాధించిన విద్యార్థిని విద్యార్థుల ప్రతిభకు సత్కారాలతో, మరియు తల్లిదండ్రులను, హెచ్ఎం లను, ఎంఈఓ లను జయప్రద ఫౌండేషన్ చైర్మన్, జాతీయ తెలుగుదేశం పార్టీ ఉపా ధ్యక్షులు తొండపు దశరథ జనార్ధన్ అభినందనలు తెలియజేశారు. మంగళవారంజగ్గయ్యపేట ఫుడ్ ప్లాజా వెంకట సాయి ఫంక్షన్ హాల్ నందు ఫౌండేషన్ చైర్మన్ దశరథ జనార్దన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పదవ తరగతిలో ఒకటి, రెండు, మూడు ర్యాంకులు సాధించిన విద్యార్థిని విద్యార్థుల ను ఉద్దేశించి తొండపు దశరథ జనార్ధన్ మాట్లాడుతూ రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే విద్యార్థుల పట్ల విద్యామంత్రిగా ఉన్న నారా లోకేష్ బాబు ప్రత్యేక చర్యలు చేపట్టి పదవ తరగతిలో 100 రోజుల ప్రణాళిక అమలు చేసి ఉన్నత ఫలితాలు రాబట్టటంలో లోకేష్ బాబు విజయం సాధించారని,పిల్లల విద్యా ప్రమాణాలను పెంచడంలో లోకేష్ బాబు ప్రత్యేక శ్రద్ధ పెట్టినారని,ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు కి,లోకేష్ బాబు కి ప్రత్యేకంగా అభినందనలు తెలియ చేశారు. తల్లిదండ్రులు వారి బాధ్యతలను పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ పెట్టడం హై స్కూల్ నందు ఉపాధ్యాయులు,హెచ్ఎంలు ఎంఈఓ లు, నారా లోకేష్ బాబు ఇచ్చిన వందరోజుల ప్రణాళిక అమలు చేసి విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధించటంలో బాగా కృషి చేసినందుకు వారందరినీ అభినందించి శాలువలతో సత్కరింపజేసినారు. ప్రతి విద్యార్థి, విద్యార్థినితో మాట్లాడించిన జనార్దన్ విద్యార్థులు వారు ఉత్తమ ఫలితాలు ఎలా సాధించారో సవివరంగా పిల్లలందరి మధ్యలో వారి స్ఫూర్తిదాయక సంభాషణలను స్వయంగా పంచుకున్నారు. విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత ర్యాంకులు సాధించి ఉన్నత మైన స్థానాలలో నిలవాలని వారిని అభినందించినారు. ప్రతి విద్యార్థిని విద్యార్థికి నగదు బహుమతిని అందజేసినారు. డాక్టర్ కే సుహాసిని హెచ్ ఓ డి పీ ఫోర్ కెమిస్ట్రీ ఏఎన్ఆర్ డిగ్రీ కాలేజ్ గుడివాడ వారిచే విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ పై అవగాహన కల్పించినారు. ఏ రత్నలక్ష్మి ఎన్జీవో ప్రెసిడెంట్ గచే విద్యార్థుల భవిష్యత్తు చదువులపై క్రమశిక్షణతో ఫలితాలు ఎలా సాధించాలో తెలియజేసినారు. అనంతరం వందశాతం ఉత్తీర్ణత సాధించిన హై స్కూలు హెచ్ఎం లను ఎంఈఓ లను జయప్రద ఫౌండేషన్ చైర్మన్ టి.డి జనార్దన్ ఆత్మీయ సత్కారం చేశారు. జగ్గయ్యపేటలో ప్రభుత్వ పాఠశాలలో ఉత్తమ ర్యాంకులు పొంది నేడు జయప్రద ఫౌండేషన్ ద్వారా సత్కారం పొందిన విద్యార్థులకు వాగ్దేవి కళాశాలలో ఇంటర్ అడ్మిషన్ ఫీజులు లేకుండా ప్రవేశం కల్పించి రెండు సంవత్సరములు ఉచితంగా చదివిస్తామని ప్రిన్సిపల్ సురేష్ కుమార్ సభా ముఖంగా తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో జయప్రద ఫౌండేషన్ మెంటార్ సిహెచ్ చాముండేశ్వరి , ఫౌండేషన్ ఉపాధ్యక్షులు తొండపు గౌతమి సరోజా , ఈ కార్యక్రమం కోఆర్డినేటర్ వై వి ఎస్ రెడ్డి , తెలుగుదేశం పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు నెట్టెం శివరాం , ఫౌండేషన్ కోఆర్డినేటర్ కట్టా వెంకట నరసింహారావు, ఫౌండేషన్ వాలంటీర్లు పాల్గొన్నారు.




# ఇబ్రహీంపట్నం రింగ్ సెంటర్ వద్ద చిరు వ్యాపారుల ఆందోళన

**▶▶ సిఐటియు మద్దతు**

**▶▶ ప్రత్యామ్నాయం లేకుండా తొలగింపులపై తీవ్ర ఆగ్రహం**

ఇబ్రహీంపట్నం, మే 05, (మనం న్యూస్): ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం రింగ్ సెంటర్ వద్ద చిరు వ్యాపారులు మంగళవారం ఆందోళనకు దిగారు. ఎటువంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా తమ వ్యాపార స్థలాలను అక్రమంగా తొలగించారని ఆరోపిస్తూ వారు నిరసన వ్యక్తం చేశారు. ఈ ఆందోళనకు సిఐటియు నాయకులు మద్దతు తెలిపారు. రోజువారీగా రోడ్డుపైనే ఆధారపడి జీవనం సాగించే తమను ఒక్కసారిగా రోడ్డుపైకి నెట్టేశారని చిరు వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేశారు. తమ కుటుంబాల పోషణ పూర్తిగా ఈ చిన్న వ్యాపారాలపైనే ఆధారపడి ఉందని, ఇలా అకస్మాత్తుగా తొలగించడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు మాట్లాడుతూ, రింగ్ సెంటర్ వద్ద ఉన్న పెద్ద వ్యాపార సముదాయాలకు ట్రాఫిక్ నిబంధనలు వర్తించవా అని ప్రశ్నించారు. చిన్న వ్యాపారులపైనే చర్యలు తీసుకోవడం అన్యాయమని మండిపడ్డారు. ప్రత్యామ్నాయం చూపకుండా చిరు వ్యాపారులను తొలగించడం మానవతా విరుద్ధమని సిఐటియు నాయకుడు మహేష్ పేర్కొన్నారు. చిరు వ్యాపారులకు ప్రత్యేకంగా ఫ్రూట్ మార్కెట్ ఏర్పాటు చేసి, వారికి స్థిరమైన జీవనోపాధి కల్పించాలని వారు డిమాండ్ చేశారు. సమస్యను మానవతా దృక్పథంతో పరిష్కరించాలని సంబంధిత అధికారులను కోరారు. ఈ ఘటనతో ప్రాంతంలో ఉద్రిక్తత నెలకొనగా, అధికారులు వెంటనే స్పందించి వ్యాపారుల సమస్యలకు పరిష్కారం చూపాలని స్థానికులు కోరుతున్నారు.



# వేసవిలో పశువులకు వరంగా నీటి తొట్టెలు



**క్షేత్రస్థాయిలో తొట్టెలను పరిశీలించిన కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

**విజయవాడ,మే,5 (మనం ప్రతినిధి):** వేసవి కాలంలో పశు జీవాలకు తాగునీరు అందించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన నీటి తొట్టెల ద్వారా పశుపోషకులకు ఎంతో మేలు జరుగుతోందని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ తెలిపారు. మంగళవారం కలెక్టర్ ఎ.కొండూరు మండలంలోని వెస్ట్ మాధవరంలో పర్యటించారు. ఈ సందర్భంగా క్షేత్రస్థాయి తనిఖీల్లో భాగంగా నీటి తొట్టెలను పరిశీలించారు. తొట్టెలకు స్వచ్ఛమైన నీటి సరఫరా సక్రమంగా జరుగుతున్నదా అనే అంశాన్ని సమీక్షించారు.యూనిట్ విలువ రూ. 33 వేలతో ఉపాధి హామీ పథకం అనుసంధానంతో ఏర్పాటు చేసిన ఈ నీటి తొట్టెల నిర్వహణపై పంచాయతీరాజ్, పశుసంవర్ధక శాఖల అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నారని తెలిపారు.తీవ్ర ఎండల నేపథ్యంలో పశువులు, పక్షులు, మూగజీవాలకు ఈ నీటి తొట్టెలు ఎంతో ఉపయోగకరంగా మారుతున్నాయని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు.

# స్మశానవాటికకు రక్షణ కల్పించాలి

**ఎమ్మెల్యేకు వినతి**

**ఇబ్రహీంపట్నం, మే 05, (మనం న్యూస్):** పశ్చిమ ఇబ్రహీంపట్నం ఎస్సీ కాలనీ పరిధిలో కిల్లా రోడ్లో ఉన్న స్మశానవాటికను అభివృద్ధి చేసి రక్షణ కల్పించాలని స్థానికులు ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ కు వినతిపత్రం అందజేశారు. మంగళవారం నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో రావి ఫణి ఆధ్వర్యంలో స్థానికులు ఎమ్మెల్యేను కలిసి తమ సమస్యలను వివరించారు. స్మశానవాటిక చుట్టూ పిచ్చిమొక్కలు అధికంగా పెరిగి ఉండటంతో అంత్యక్రియలు నిర్వహించడంలో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని వారు వినతిపత్రంలో పేర్కొన్నారు. అందువల్ల తక్షణమే జంగిల్ క్లియరెన్స్ చేపట్టి స్మశానవాటికను శుభ్రపరిచి, చుట్టూ రక్షణ గోడ లేదా ఫెన్సింగ్ ఏర్పాటు



చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమస్యను అత్యవసరంగా పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జల్లి కాంతారావు, బొంత బాబు, బొంత మురళి, గోల్డెన్ బాషా, భీమల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాహితమే ప్రభుత్వ అభిమతం




**ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు**

**ఇబ్రహీంపట్నం, మే 05 (మనం న్యూస్):** ప్రజాహితమే మన హితం ప్రభుత్వ అభిమతం. ఇదే కూటమి ప్రభుత్వ ప్రధాన ధ్యేయం అని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు అన్నారు. ప్రజాదర్బారు కార్యక్రమం ద్వారా పాలనను ప్రజల వద్దకే తీసుకువెళ్తున్నామని ఆయన పేర్కొన్నారు. మంగళవారం ఇబ్రహీంపట్నం మండల పరిషత్తు కార్యాలయంలో నిర్వహించిన 'ప్రజాదర్బారు' కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను నేరుగా ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే శ్రద్ధగా విని, వాటికి సంబంధించిన అర్జీలను స్వీకరించారు. ముఖ్యంగా హౌసింగ్, రెవెన్యూ, పౌరసరఫరాలు, మౌలిక వసతుల సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజల సమస్యల పరిష్కారమే మా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. జనహితమే మనహితం అన్న నినాదంతో ప్రభుత్వం పనిచేస్తోంది. ప్రతి అర్జీపై బాధ్యతతో స్పందించి త్వరితగతిన పరిష్కారం చూపిస్తాం అని తెలిపారు.అలాగే ప్రజలకు ప్రభుత్వ పథకాలు పారదర్శకంగా అందేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు. 'ప్రజాదర్బారు' కార్యక్రమం ద్వారా ప్రభుత్వంపై ప్రజల్లో నమ్మకం మరింత పెరుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), కూటమి నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆకాశమే హద్దు.. ప్రతిభకు పట్టాభిషేకం!




**తంగిరాల సౌమ్య సంకల్పం**

**నందిగామ చదువుల తల్లికి అపూర్వమైన కానుక**

**నందిగామ, మే 5,(మనం న్యూస్):** నందిగామ నియోజకవర్గ చరిత్రలో సరికొత్త అధ్యాయం.. పది పరీక్షల్లో మెరిసిన తారలకు అద్భుత ఆకాశయానం!తంగిరాల సౌమ్య ఆలోచనలో రూపుదిద్దుకున్న 'కలలకు రెక్కలు' కార్యక్రమం... వరుసగా రెండో ఏడాది నేడు ఆకాశంలో విహరించబోతోంది.దివంగత నేత తంగిరాల ప్రభాకరరావు విద్యాప్రేమను గుండెల్లో నింపుకుని...తన జీవితానుభవపు 'ప్రయాణం' నుండి జనించిన వివేకవంతమైన ఆలోచనతో...ప్రభుత్వ బడి పిల్లల కలలు నింగిని తాకాలని,వారి పాదాలకు ఆకాశాన్ని పరిచయం చేయాలని మన ఎమ్మెల్యే ఈ బృహత్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.

## ఇది కేవలం ప్రయాణం కాదు.. ఆత్మవిశ్వాసం నింపే ప్రయత్నం!

ఈ పయనం గన్నవరం నుండి హైదరాబాద్ వరకు మాత్రమే కాదు... ఇది పేద విద్యార్థుల ఆత్మవిశ్వాసాన్ని హిమాలయమంత ఎత్తుకు తీసుకెళ్లే ఉత్తేజిత ప్రయాణం!మబ్బుల మధ్య విహరిస్తున్న వేళ ఆ చిన్నారుల కళ్లలో మెరిసే వెలుగు.. రేపటి ఐఏఎస్, ఐపీఎస్ ఆకాంక్షలకు నిలువుటద్దం! ప్రతిభకు పేదరికం అడ్డుకాదు.. ప్రభుత్వ బడి పిల్లలూ ప్రపంచాన్ని ఏలగలరని చాటిచెబుతున్న మన నియోజకవర్గ ముద్దుబిడ్డ, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య.నందిగామ ప్రతిభకు వందనం..సౌమ్యమ్మ సంకల్పానికి అభివందనం..!వందలాది మంది విద్యార్థులకు ఈ విజయ ప్రయాణం ఒక ప్రేరణ...నందిగామ భవితకు ఇదొక నూతన తోరణం! సౌమ్యకలల ప్రయాణం దిగ్విజయంగా ఫలవంతం కావాలని ఆశిస్తూ...



# కలలకు... రెక్కలు

**ఎమ్మెల్యే తంగిరాల ఆధ్వర్యంలో విద్యార్థులకు విమానప్రయాణం**

**నందిగామ టాపర్లకు ఎమ్మెల్యేతో విమానంలో హైదరాబాద్ ప్రయాణం**

**విద్యా ప్రతిభను తంగిరాల సౌమ్య బడుగు విద్యార్థుల కల నెరవేర్చిన 'కలలకు రెక్కలు' కార్యక్రమం**

**నందిగామ, మే 5,(మనం న్యూస్):** నందిగామ లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఆధ్వర్యంలో 'కలలకు రెక్కలు' కార్యక్రమం కింద పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ చూపిన ఆరు మంది విద్యార్థులు గన్నవరం ఎయిర్పోర్టు నుంచి హైదరాబాద్ వరకు విమాన ప్రయాణం చేశారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో కలలు సాకారం చేసే దిశగా ఒక మంచి అడుగు అని అందరూ ప్రశంసించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య విద్యార్థిని విద్యార్థులతో కలిసి గన్నవరం ఎయిర్పోర్టుకు చేరుకున్నారు. విమాన ప్రయాణం చేసే విద్యార్థుల వివరాలు:షేక్ అర్షియా నాజ్ - కంచికచర్ల మండలం, మొగులూరు జిల్లా పరిషత్ హైస్కూల్, 589 మార్కులు.ప్రజాపతి పర్వీన్ - నందిగామ మండలం, లింగాలపాడు జిల్లా పరిషత్ హైస్కూల్, 576 మార్కులు.వీరులపాడు మండలం దొడ్డదేవరపాడు జిల్లా పరిషత్ హైస్కూల్, 571 మార్కులు.పల్లె పోగు వినీల - చందర్లపాడు మండలం, ముప్పాళ్ల గ్రామం గురుకుల పాఠశాల, 567 మార్కులు.నారిశెట్టి జగదీష్ ఆదిత్య - చందర్లపాడు జిల్లా పరిషత్ హైస్కూల్, 559 మార్కులు.ఉప్పులూరి సోనీ ప్రియా - నందిగామ పట్టణం అనాసాగరం గ్రామం జిల్లా పరిషత్ హైస్కూల్, 549 మార్కులు.ఈ విద్యార్థులంతా బడుగు, బలహీన వర్గాలకు చెందినవారు. వారి తల్లిదండ్రులు రోజువారీ పనులు చేసుకుని జీవనం సాగిస్తున్న సామాన్యులు. సాధారణంగా బస్సు, కారు లేదా రైలు ప్రయాణాలకు మాత్రమే అలవాటు పడిన వీరికి విమాన ప్రయాణం ఒక కల. ఆ కలను ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య 'కలలకు రెక్కలు' కార్యక్రమం ద్వారా నెరవేర్చారు. విద్యలో పెను మార్పులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు విద్యా రంగంలో తీసుకువస్తున్న విప్లవాత్మక మార్పులు ఫలితాలను ఇస్తున్నాయని ఎమ్మెల్యే సౌమ్య తెలిపారు. గత సంవత్సరం రాష్ట్రవ్యాప్తంగా 10వ తరగతి ఫలితాలు 81.14 శాతం ఉండగా, ఈ సంవత్సరం 85.25 శాతానికి చేరాయి. నందిగామ నియోజకవర్గంలోనూ గత సంవత్సరం 74.80 శాతం నుంచి ఈ సంవత్సరం 80.08 శాతానికి పెరిగింది. విద్యా మంత్రి నారా లోకేష్ సారథ్యంలో ఉపాధ్యాయులకు సింగపూర్ విదేశీ పర్యటనలు, విద్యార్థులకు ఇలాంటి ప్రోత్సాహక కార్యక్రమాలు విద్యా రంగాన్ని మరింత బలోపేతం చేస్తున్నాయని ఆమె అన్నారు.

## గురువులు, తల్లిదండ్రుల స్ఫూర్తి

విద్యార్థుల విజయం వెనుక తల్లిదండ్రుల కష్టం, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం కీలకమని ఎమ్మెల్యే సౌమ్య పేర్కొన్నారు. ఈ విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని మనస్ఫూర్తిగా ఆశీర్వదించారు.ఈ కార్యక్రమం విద్యార్థుల్లో ప్రతిభను ప్రోత్సహించడమే కాకుండా, వారిలో ఆత్మవిశ్వాసాన్ని, కలలు సాకారం చేసుకునే స్ఫూర్తిని నింపుతుందని అందరూ ఆశా భావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు,విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు, కూటమి నేతలు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.



# రాజముద్రతో పట్టాదారు పాసుపుస్తకాలు



▶▶ కర్షకులకు అండగా కూటమి సర్కార్

▶▶ ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు

**ఇబ్రహీంపట్నం, మే 05, (మనం న్యూస్):** కర్షకులకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తోందని, రాజముద్రతో ముద్రించిన పట్టాదారు పాసుపుస్తకాల ద్వారా రైతుల హక్కుల పరిరక్షణకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు తెలిపారు. ఇబ్రహీంపట్నం మండలం మూలపాడు గ్రామంలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే 167 మంది రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఆస్తి ప్రతి పౌరుడి రాజ్యాంగబద్ధ హక్కు అని పేర్కొన్నారు. గత ప్రభుత్వ కాలంలో వ్యక్తిగత ఫోటోలతో ముద్రించిన పాసుపుస్తకాల వల్ల సాంకేతిక, న్యాయ సమస్యలు తలెత్తాయని విమర్శించారు. ముఖ్యంగా అప్పటి విధానాల వల్ల భూమి రికార్డుల విషయంలో స్పష్టత లోపించి రైతులు ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారిక రాజముద్రతో కూడిన పాసుపుస్తకాలను అందజేస్తూ భూ యజమానులకు భరోసా కల్పిస్తోందన్నారు. ఈ పుస్తకాలు ప్రభుత్వ ధృవీకరణకు ప్రతీకగా నిలిచి, భవిష్యత్తులో వివాదాలకు తావులేకుండా చేస్తాయని చెప్పారు. రుణ సదుపాయాలు పొందడంలో కూడా ఇవి ఉపయోగకరంగా ఉంటాయని వివరించారు. రైతుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తోందని, సబ్సిడీపై వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలు, సోలార్ యూనిట్లు, 'అన్నదాత సుఖీభవ' కింద సంవత్సరానికి రూ.20 వేల ఆర్థిక సహాయం, సకాలంలో ఎరువుల సరఫరా, పంటలకు గిట్టుబాటు ధర, పాడి రైతులకు గోకులం షెడ్లు వంటి పలు కార్యక్రమాలు చేపడుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), కూటమి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# కొండపల్లిలో రేషన్ బియ్యం అక్రమ నిల్వలపై దాడి



▶▶ 600 బస్తాలు స్వాధీనం – ఒకరు అదుపులో

**ఇబ్రహీంపట్నం, మే 05 (మనం న్యూస్):** ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం మండలం కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలో రేషన్ బియ్యం అక్రమ నిల్వలపై అధికారులు ఉక్కుపాదం మోపారు. శాంతినగర్ ప్రాంతంలో గోప్య సమాచారం ఆధారంగా నిర్వహించిన ఈ దాడిలో భారీగా రేషన్ బియ్యం బస్తాలు పట్టుబడ్డాయి. ఇబ్రహీంపట్నం పోలీసులు మరియు రెవెన్యూ శాఖ సంయుక్తంగా చేపట్టిన ఈ ఆపరేషన్లో శాంతినగర్లోని అభినందన ఫ్లాట్స్లో సుమారు 600 బస్తాల రేషన్ బియ్యం అక్రమంగా నిల్వ ఉంచినట్లు గుర్తించారు. అధికారులు తక్షణమే ఆ బియ్యాన్ని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా పీడీఎస్ ఎస్డీటీ రామకృష్ణ మాట్లాడుతూ, స్వాధీనం చేసుకున్న బియ్యం ఎక్కడి నుంచి వచ్చిందన్న దానిపై మరియు అక్రమ రవాణా నెట్వర్క్పై లోతైన విచారణ కొనసాగుతోందని తెలిపారు. ఈ కేసులో కీలక పాత్రధారిగా భావిస్తున్న డేరంగుల గోపిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. ఈ అక్రమ రవాణా వెనుక ఉన్న మరిన్ని వ్యక్తులు, సంబంధిత నెట్వర్క్ వివరాలు త్వరలో బయటపడే అవకాశముందని అధికారులు పేర్కొన్నారు. ప్రభుత్వం పేదల కోసం అందించే రేషన్ బియ్యాన్ని అక్రమంగా నిల్వ చేసి దుర్వినియోగం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.



# హేయర్ ఎఫ్ 11 వాషింగ్ మెషీన్ ఆవిష్కరణ




**కడప,మే,5,(మనం న్యూస్):** ప్రముఖ మేజర్ అప్లయన్స్ బ్రాండ్ అయిన హేయర్ అప్లయన్సెస్ ఇండియా, తన కొత్త హేయర్ ఎఫ్ 11 వాషింగ్ మెషీన్ సిరీస్ లాంచ్తో లాండ్రీ ఇన్నోవేషన్ను ఆవిష్కరించింది. ఈ సందర్భంగా హేయర్ అప్లయన్సెస్ ఇండియా ఎన్.ఎస్. సతీష్ మాట్లాడుతూ బట్టల దుర్వాసన, డిటర్జెంట్ వృధా మరియు సంక్లిష్టమైన నియంత్రణలవంటి రోజువారీ వినియోగదారుల సమస్యలను పరిష్కరించడానికి రూపొందించబడిన హేయర్ ఎఫ్ 11 భారతదేశంలో ఏకైక అల్ట్రా ఫ్రెష్ ఎయిర్ టెక్నాలజీ మరియు ఏఐ టచ్ పానెల్తో ఆధునిక భారతీయ గృహాలలో లాండ్రీకి అసాధారణమైన తాజాదనం, పరిశుభ్రత మరియు సంరక్షణను అందిస్తుందని చెప్పారు. హేయర్ ఎఫ్ 11 వాషింగ్ మెషీన్ భారతదేశంలో ఏకైక అల్ట్రా ఎయిర్ ఫ్రెష్ టెక్నాలజీ ద్వారా బట్టలను గంటల పాటూ వరకు సూపర్ ఫ్రెష్గా ఉంచుతుందన్నారు. వాష్ తర్వాత బట్టలు లోపల వదిలినా దుర్వాసన రాకుండా నిరోధిస్తుందని, దాని స్టైలిష్ డిజైన్తో పాటు ఫుల్ ఏఐ కలర్ టచ్ పానెల్ ఉంది, ఇందులో పెద్ద ఐకాన్లు మరియు చీరలు, జీన్స్ మరియు కాటన్ వంటి బట్టలకు అంకితమైన ప్రోగ్రామ్లు ఉన్నాయి, ఇవి రోజువారీ వినియోగాన్ని సులభతరం చేస్తాయన్నారు. ఈ వాషింగ్ మెషీన్లో ఎసెన్స్ వాష్ టెక్నాలజీ ఉంది, ఇది లోడ్కు అనుగుణంగా స్వయంచాలకంగా డిటర్జెంట్ వినియోగాన్ని సర్దుబాటు చేసి వృధాను తగ్గిస్తుందన్నారు. ఇనిస్టెంట్ డిసాల్వ్ ప్రీమిక్స్ టెక్నాలజీ వేగంగా మరియు మరింత సమర్థవంతంగా డిటర్జెంట్ కరగడానికి ప్రీమిక్స్ మైక్రోబబుల్ సొల్యూషన్ తయారు చేస్తుందన్నారు. 3 డీ పవర్ స్ప్రేయింగ్ ద్వారా ఈ మైక్రోబబుల్ సొల్యూషన్ నేరుగా బట్టలపై స్ప్రే చేయబడుతుంది, దీనివల్ల లోతైన మరియు పూర్తి శుభ్రత లభిస్తుందని చెప్పారు. ఎఫ్ 11 లాంచ్తో, ఆధునిక భారతీయ గృహాలు ఎదుర్కొనే నిజమైన, రోజువారీ సవాళ్లను పరిష్కరించడమే మా లక్ష్యం అని, నేడు లాండ్రీ కేవలం ఒక సాధారణ పని మాత్రమే కాదు; అది పరిశుభ్రత, సౌలభ్యం మరియు సాంకేతికత నిశ్శబ్దంగా దాని గురించి శ్రద్ధ వహిస్తుందనే భరోసాతో ముడిపడి ఉందన్నారు. కొత్త హేయర్ ఎఫ్ 11 యొక్క ప్రతి ఫీచర్ అనుభవాన్ని సులభతరం చేయడానికి మరియు అధునాతన సాంకేతికతను అందరికీ సహజంగా మరియు అందుబాటులో ఉండేలా చేయడానికి శ్రద్ధగా రూపొందించబడిందని తెలిపారు.

# తెదేపా నేత సతీమణి మృతి



▶▶ ఘనంగా నివాళులర్పించిన ఎమ్మెల్యే వసంత

**ఇబ్రహీంపట్నం, మే 05, (మనం న్యూస్):** కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలో తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు గుమ్మడిదల శ్రీనివాసరావు సతీమణి నీలిమ గారు మంగళవారం ఆకస్మికంగా మృతి చెందారు. ఈ ఘటన స్థానికంగా విషాదాన్ని నింపింది. ఈ విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు మంగళవారం ఉదయం కొండపల్లిలోని శ్రీనివాసరావు నివాసానికి చేరుకుని నీలిమ గారి భౌతికకాయాన్ని సందర్శించారు. పూలమాలలు అర్పించి శ్రద్ధాంజలి ఘటిస్తూ ఘనంగా నివాళులర్పించారు. అనంతరం శ్రీనివాసరావుని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. ఈ దుఃఖ సమయంలో ధైర్యంగా ఉండాలని సూచిస్తూ, నీలిమ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వేసవి తాపానికి మజ్జిగ చలివేంద్రాలు పెరగాలి



**గాంధీనగర్ ఏప్రిల్ 5 మనం న్యూస్:** వేసవి తాపాన్ని తగ్గించడానికి పాదాచారులు, వాహన చోదకులకు అందుబాటులో మరిన్ని మజ్జిగ చలివేంద్రాల ఆవశ్యకత వుంది అని , విశాల హృదయం తో సహకరిస్తున్న వారికి పుణ్య ప్రాప్తి, భగవంతుని కృప తప్పనిసరిగా ప్రాప్తిస్తుందని ప్రముఖ ఆధ్యాత్మికవేత్త, వేముల చారిటీస్ చైర్మన్ వేముల హజరత్తయ్య గుప్తా అన్నారు. మంగళవారం లోటస్ ల్యాండ్ మార్క్ గేటు వద్ద డైమండ్ లోటస్ వాకర్స్ అసోసియేషన్ వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ జిల్లా 203 తరపున సంఘోద్ధారక మాజేటి రామా రావు జ్ఞాపకార్థం గా కుమారుడు జిల్లా గవర్నర్ హరిప్రసాద్ సౌజన్యంతో మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేయగా గుప్తా ముఖ్య అతిథిగా పాల్గొనగా, గౌరవ అతిథిగా పాల్గొన్న సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ లక్ష్మీపతి శిబిరాన్ని ప్రారంభించి మజ్జిగ పంపిణీ చేశారు. లక్ష్మీపతి నిర్వాహకుల్ని అభినందించారు. కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మురళీకృష్ణ,కార్యదర్శి రాజేష్, కోశాధికారి కరుణాకర్, వాసవి జిల్లా గవర్నర్ హరిప్రసాద్ ,కడప రెడ్డి, సాయిబాబా,గిరి, ప్రసాద్,సూర్యప్రకాశరావు, గోపాలకృష్ణ, నిరంజన్, కేశవ , భవాని తదితరులు పాల్గొన్నారు.

# పాలీసెట్-2026లో ప్రతిభ ఇన్స్టిట్యూట్ విద్యార్థి రాణింపు

▶▶ స్టేట్ ర్యాంక్ 652 సాధించిన అభినవ్ రాజ్



**ఇబ్రహీంపట్నం, మే 05, (మనం న్యూస్):** ఈ రోజు ప్రకటించిన పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్ష (పాలీసెట్-2026) ఫలితాల్లో ఇబ్రహీంపట్నం ప్రతిభ ఇన్స్టిట్యూట్కు చెందిన విద్యార్థి బొడ్డపాడు అభినవ్ రాజ్ రాష్ట్ర స్థాయిలో 652వ ర్యాంక్ సాధించి ప్రతిభ కనబరిచాడు. హాల్ టికెట్ నంబర్ 3681022తో పరీక్ష రాసిన అభినవ్ రాజ్ మంచి మార్కులతో ఈ ర్యాంక్ సాధించినట్లు ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ వంకా హరిబాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా అభినవ్ రాజ్ను దుస్సాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. అభినవ్ రాజ్ మాట్లాడుతూ, ప్రతిభ ఇన్స్టిట్యూట్లో బోధించిన షార్ట్ ట్రిక్స్, ఈజీ లాజిక్స్ వల్ల మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీలలో మంచి మార్కులు సాధించి మంచి ర్యాంక్ తెచ్చుకున్నానని తెలిపారు. సహకరించిన యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశాడు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ కవిత, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపి నేతలపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు

**విసన్నపేట,మే 5,(మనం న్యూస్):** టీడీపీ నేత చెరుకూరి రాజేశ్వరరావు చేసిన వ్యాఖ్యలను విస్సన్నపేటలో నిర్వహించిన సమావేశంలో వైసీపి నేతలు తీవ్రంగా ఖండించారు. దేవినేని అవినాశ్, స్వామిదాస్పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించబోమన్నారు. రైతుల సమస్యలపై అవినాశ్ మాట్లాడటం తప్పా అని ప్రశ్నించారు. స్వామిదాస్ గతంలో తమ పార్టీలో ఉన్నప్పుడు ఆయన గురించి తెలియదా అని రాజేశ్వరరావును నిలదీశారు. ఈ కార్యక్రమంలో వైసీపి నేతలు, లోకేశ్వరరెడ్డి, ప్రకాష్ పాల్గొన్నారు.



# ఉదయాన్నే రోడ్డు ప్రమాదం



**కంచికచర్ల,మే 5,(మనం న్యూస్):** కంచికచర్ల శివారులోని పప్పుల మిల్లు సమీపంలో మంగళవారం ఉదయం రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో 10 మంది గాయపడ్డారు. దొనబండ, పరిటాల నుంచి తాపీ పనుల కోసం కూలీలతో వస్తున్న ఆటో రోడ్డుపై పడి ఉన్న చెట్టును ఢీకొట్టి బోల్తా పడింది. ఈ ఘటనలో తొమ్మిది మంది మహిళా కూలీలు, డ్రైవరు గాయపడ్డారు. స్థానికులు క్షతగాత్రులను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# సీఎం పర్యటన ఏర్పాట్లు ముమ్మరం

**ఏ.కొండూరు,మే 5,(మనం న్యూస్):** ఏ.కొండూరు (ఎం) మాధవరంలో ఈ నెల 9న సీఎంచంద్రబాబు పర్యటించనున్న నేపథ్యంలో ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. మంగళవారం సభా ప్రాంగణం, హెలిప్యాడ్ నిర్మాణ పనులను ఆర్డీవో ఏ. కుమార్ క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారులకు సూచనలిచ్చారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బందితో పాటు తదితరులు పాల్గొని ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.



# చెప్పిందే రేటు.. కొంటే కొను లేకపోతే లేదు



**విజయవాడ,మే 5,(మనం న్యూస్):** విజయవాడ బస్టాండ్లో ప్రయాణికులే విచ్చలవిడి దోపిడీ సాగుతోంది.ఎంఆర్పీ కంటే రూ.5-10 అదనంగా వసూలు చేస్తూ దుకాణదారులు జేబులు నింపుకుంటున్నారు. గడువు ముగిసిన ఆహార పదార్థాలను కొత్త లేబుళ్లతో విక్రయిస్తూ ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారని ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు కార్మిక చట్టాలను ఉల్లంఘిస్తూ సిబ్బందికి కమీషన్ల ఆశ చూపి 24 గంటల పాటు వెట్టిచాకిరీ చేయిస్తున్నారని టాక్.

# కేజీ గంజాయి స్వాధీనం

**వీరులపాడు,మే5,(మనం న్యూస్):** వీరులపాడు మండలం పొన్నవరం క్రాస్ రోడ్డులో ఎస్సై అభిమన్యు తన బృందంతో తనిఖీలు నిర్వహించగా,అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. తనిఖీల్లో అతని వద్ద కిలో గంజాయి స్వాధీనం చేసుకున్నామన్నారు. పట్టుబడిన వ్యక్తి అల్లూరు గ్రామానికి చెందిన యువకుడిగా గుర్తించారు. అతను కొంతకాలంగా గ్రామ యువతకు గంజాయి సరఫరా చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.



# మార్క్స్ సిద్ధాంతాలతో మరిన్ని ప్రజా పోరాటాలకు పిలుపు

**గుంటూరు, మే,5,(మనం న్యూస్):** ప్రపంచ మానవాళి అభ్యున్నతకై తన జీవితాన్ని అంకితం చేసిన తత్వవేత్త కారల్ మారక్స్ 208వ జయంతి సందర్భంగా గుంటూరు సిపిఐ నగర సమితి ఆధ్వర్యంలో మల్లయ్య లింగం భవనంలో కార్యక్రమం జరిగింది. నగర కార్యదర్శి ఆకిటి అరుణ్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మారక్స్ చిత్రపటానికి సిపిఐ జిల్లా కార్యదర్శి కోట మాల్యాద్రి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాల్యాద్రి మాట్లాడుతూ మారక్స్ రచనలు నేటికీ ప్రపంచానికి దిక్సూచిగా నిలిచాయని అన్నారు. కార్మిక, శ్రామిక వర్గాలపై జరుగుతున్న దోపిడీని స్పష్టంగా వెలికితీసిన మహానుభావుడు మారక్స్ అని కొనియాడారు. ఆయన సిద్ధాంతాల ఆధారంగా అనేక దేశాల్లో కమ్యూనిస్టు పరిపాలన సాగిందని గుర్తుచేశారు. దాస్ కాపీటల్ వంటి గ్రంథాలు నేటికీ సమాజంలోని అసమానతలను అర్థం చేసుకునేందుకు మార్గదర్శకంగా ఉన్నాయని పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో యుద్ధాలు, మతోన్మాదం పెరుగుతున్నాయని, దేశంలో నరేంద్ర మోడీ మతవాదాన్ని రెచ్చగొడుతున్నారని విమర్శించారు. కార్మిక, కర్షక, బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని తెలిపారు. మారక్స్ చూపిన మార్గంలోనే సామాజిక న్యాయం సాధ్యమవుతుందని అన్నారు. అధ్యక్షత వహించిన నగర కార్యదర్శి ఆకిటి అరుణ్ కుమార్ మాట్లాడుతూ యువతలో మారక్స్ ఆలోచనలను విస్తరించాల్సిన అవసరం ఉందని చెప్పారు. ప్రజా సమస్యల పరిష్కారానికి సంఘటిత పోరాటాలే మార్గమని, సిపిఐ మరింత చురుకుగా ఉద్యమాలు చేపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి నగర కమిటీ సభ్యులు జి. సురేష్ బాబు మాట్లాడి ముగించారు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మేడా హనుమంతరావు, నగర కార్యవర్గ సభ్యులు నూతలపాటి చిన్న, జంగాల చైతన్య, సమితి సభ్యులు పీవీ జగన్నాథం, శ్రీనాథ్, కాయల రామారావు, నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# విధి నిర్వహణలో మరణించిన కార్మికుల కుటుంబాలకు నగరపాలక సంస్థ అండగా ఉంటుందన్న నగర కమిషనర్



**గుంటూరు నగరపాలక సంస్థ ఏప్రిల్ 5 (మనం న్యూస్ ప్రతినిధి):** కార్మికుల కుటుంబాలకు గుంటూరు నగర పాలక సంస్థ అండగా ఉంటుందని, కార్మికులకు అందాల్సిన పరిహారాలు వెంటనే అందిచడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ తెలిపారు. ఇటీవల ప్రమాదవశాత్తు మరణించిన ప్రజారోగ్య, ఇంజనీరింగ్ విభాగాల ఔట్సోర్సింగ్ కార్మికులు బి.జగన్నాయక్ (రూ.5.15లక్షలు) ,యస్.ప్రసాద్ (రూ.2లక్షలు), సి.హెచ్ కోటేశ్వర రావు (రూ. 5లక్షలు), యం.ఆంటోనీ (రూ.2.15లక్షలు) ల కుటుంబ సభ్యులకు ఎక్స్ గ్రేషియా కి సంబంధించిన డి.డి లను మంగళవారం కమిషనర్ చాంబర్ లో అందించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ,విధి నిర్వహణలో మరణించిన కార్మికుల కుటుంబాలకు నగర పాలక సంస్థ అండగా ఉంటుందన్నారు. వారి కుటుంబాలకు నగర పాలక సంస్థ నుండి అందాల్సిన పరిహారాలను,ఇన్సురెన్స్ పాలసీలకు సంబంధించి పరిశీలించి త్వరితగతిన అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. కార్మికులకు సంబంధించిన ఏ సమస్య ఉన్నా వాటి పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని సంబందిత విభాగాధిపతులను, సూపరిండెంట్లను ఆదేశించామని తెలిపారు.

# చిన్నారులతో ఆత్మీయ విందు



- ప్రతిభకు ప్రోత్సాహం
- తంగిరాల సౌమ్య
- 'కలలకు రెక్కలు' కార్యక్రమానికి ప్రశంసలు
- విద్యార్థులకు డైరీల పంపిణీ

**హైదరాబాద్,మే 5,(మనం న్యూస్):** మంగళవారం నాడు హైదరాబాద్లోని ఏఎంబి మాల్లో ఉన్న ద గ్రాండ్ లైన్ బఫట్ లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పదవ తరగతి పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థి విద్యార్థులతో కలిసి ఆత్మీయంగా భోజనం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ముచ్చటిస్తూ వారి భవిష్యత్ లక్ష్యాల గురించి తెలుసుకున్నారు. పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రోత్సహించేందుకు చేపట్టిన 'కలలకు రెక్కలు' కార్యక్రమం ఎంతో ప్రశంసనీయమని ద గ్రాండ్ లైన్ బఫట్ యాజమాన్యం అభినందించింది. ఈ సందర్భంగా ద గ్రాండ్ లైన్ బఫట్ వారు చిన్నారు ప్రతిభకు గుర్తుగా డైరీలను అందజేసి వారి విజయయాత్రకు శుభాకాంక్షలు తెలిపారు.



# హాకర్లకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరుతూ మున్సిపల్ కార్యాలయం వద్ద ఆందోళన



**విజయవాడ సెంట్రల్ మే 05 (మనం న్యూస్ ):** రెడ్ జోన్, గ్రీన్ జోన్, అంబర్ జోన్ పేరుతో తొలగించే విధానాలను వెంటనే రద్దు చేయాలి.అర్జీలు తీసుకొని వందలాది మంది హాకరులుమున్సిపల్ కార్యాలయం వద్దకు చేరుకున్నారు. హ్యాకర్లకు గుర్తింపు కార్డులు ఇవ్వకపోతే మరొకసారి ప్రత్యక్ష కార్యాచరణ రూపొందించి మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారువిజయవాడ హాకర్స్ మరియు తోపుడుబండ్లు యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో విజయవాడ మున్సిపల్ కార్యాలయం వద్ద హాకర్స్ కి గుర్తింపు కార్డులు ఇవ్వాలని, వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని, మున్సిపల్, పోలీస్ వేధింపుల ఆపాలని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం హాకరులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని, వారికీ హక్కు కల్పించాలని కోరుతూ ఆందోళన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సి.హెచ్ బాబురావు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు దోనేపూడి కాశీనాథ్ ,సీఐటీయూ నేత దుర్గారావు మాట్లాడుతూ.కూటమి ప్రభుత్వం చిరు వ్యాపారస్తులపై చిన్న చూపు చూస్తుందని నగరంలో రోడ్లు పక్కన వ్యాపారం చేసుకుంటున్న పేద,మధ్యతరగతి కుటుంబాలకు చెందిన వారిని ఇబ్బందులకు గురి చేయడం తగదని అన్నారు. కార్పొరేట్లలైన రిలయన్స్, డీమార్ట్ లు, లులు మాల్ తదితర వాటిలకి ప్రభుత్వం రాయితీలిస్తూ ఉచితంగా భూములు కేటాయిస్తూన్నారని అన్నారు. కానీ తోపుడుబండ్ల మీద రోడ్డు పక్కన వ్యాపారం చేసుకుంటున్నా చిరు వ్యాపారస్తులను దోచుకు తింటున్నారని అన్నారు. ప్రభుత్వాలు మారుతున్న వీధి వ్యాపారులకు ఎటువంటి లాభం చేకూర్చడం లేదని అన్నారు. విజయవాడ నగరంలో ప్రధానంగా 30 వేలకు పైగా చిరు వ్యాపారాలు చేసుకుంటున్నారని మరి అటువంటి కుటుంబాలని ప్రభుత్వాలు ఎందుకు ఆదుకోవడం లేదని విమర్శించారు. వీధివిక్రయదారుల చట్టం 2014 ప్రకారం హాకరులందరకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని, హక్కు కల్పించాలని చట్టాలు చెబుతున్న ఎందుకు పాటించడం లేదని అన్నారు. చిరు వ్యాపారస్తులు రోడ్డు పక్కన వ్యాపారం చేసుకోవాలంటే ప్రజా ప్రతినిధులు, అధికారులకు లక్షల్లో డబ్బులు కట్టాల్సిన పరిస్థితి నెలకొందని అన్నారు. స్ట్రీట్ వెండింగ్ కమిటీ హాకరులకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు. కొద్ది మంది రాజకీయ నాయకులు స్వార్థ ప్రయోజనాల కోసం హకర్లను ఇబ్బందులకు గురి చేయటం తగదని అన్నారు. గతంలో గుర్తింపు కార్డులు కోసం మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడించడం జరిగిందని, మరలా అటువంటివి రాకుండా అధికారులు చూడాలని వారు హెచ్చరించారు. విజయవాడ నగరంలో బండి పెట్టుకోవాలంటే లక్షల కొద్ది రూపాయలు అధికారులకి ఎమ్మెల్యే, కార్పొరేటర్లకు చెల్లించాల్సిన పరిస్థితి నెలకొందని అన్నారు. హాకరులకు అన్యాయం చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని అన్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు, ప్రభుత్వం హాకరులకు గుర్తింపు కార్డులు ఇవ్వకపోతే ప్రత్యక్ష కార్యాచరణ రూపొందిస్తామని హెచ్చరించారు. నగరంలో గుర్తింపు కార్డులు లేకుండా ఉన్నటువంటి వారికి వెంటనే గుర్తింపు కార్డులు ఇవ్వాలని,వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని మున్సిపల్ పోలీస్ వేధింపులాపాలని కోరుతూ డిమాండ్ చేశారు. అనంతరం యు.సి డి ప్రాజెక్టు ఆఫీసర్ విజయలక్ష్మి కి సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేయడం జరిగింది. ఆమె మాట్లాడుతూ తక్షణమే హాకరులకు గుర్తింపు కార్డులు వారి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. వారితో తీసుకొచ్చిన అర్జీలను మున్సిపల్ అధికారులకి సిఐటియు నాయకులు, హాకర్లు అందజేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మాజీ కార్పొరేటర్ బోయి సత్యబాబు, సిఐటియు సెంట్రల్ సిటీ ప్రధాన కార్యదర్శి కే.దుర్గారావు తూర్పునగర ప్రధాన కార్యదర్శి ఎన్.నాగేశ్వరరావు, సిఐటియు నగర కార్యదర్శి ఎం.సోమేశ్వరరావు, విజయవాడ హాకర్స్ మరియు తోపుడు బండ్లు యూనియన్ నగర అధ్యక్షులు బి.వెంకటేశ్వరరావు, కోశాధికారి ఉదయ్ కుమార్, ఆర్గనైజింగ్ కార్యదర్శి బి.లక్ష్మణ్, హాకర్స్ యూనియన్ తూర్పు సిటీ నాయకులు చంద్రశేఖర్, ఈశ్వర్ రెడ్డి, నాయకులు మస్తాను, అల్తాఫ్, రమణ, లక్ష్మి, స్రవంతి, సూరమ్మ, శ్రీను, సుబ్బారెడ్డి, సూరిబాబు, పెద్ద ఎత్తున చిరు వర్తకులు పాల్గొన్నారు.

# పెన్షన్ అందని పేదలకు తన సొంత నిధులతో ప్రతినెల్లా 4000 పెన్షన్ పంపిణీ చేస్తున్న సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు

**విజయవాడ సెంట్రల్ మే 0 5( మనం న్యూస్) :** బొండా కుటుంబం సేవలు మరింత ఉన్నత స్థాయికి చేరాలని. మంగళవారం సింగ్ నగర్లోని సెంట్రల్ ఎమ్మెల్యే కార్యాలయం నందు ప్రభుత్వ విప్, బొండా ఉమామహేశ్వరరావు మరోసారి తన సొంత నిధులతో నియోజకవర్గంలోని 14 మంది కి ప్రతీ నెల్ల 4000 రూపాయలు పెన్షన్ నగదును అందజేస్తున్నారు.సాంకేతిక లోపాల కారణంగా ప్రభుత్వం నుండి అందవలసిన పెన్షన్ అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్న పేద ప్రజలను గుర్తించి, వారికి అండగా నిలుస్తూ 60వ డివిజన్ వాంబే కాలనీకి చెందిన ముస్లిం మైనారిటీ వృద్ధురాలు ఎస్ డి . బషీరున్నీసాకి, ఎస్.కె . సుభాని కి, అలాగే 24వ డివిజన్ గిరిపురం కు చెందిన కంభంపాటి సావిత్రి కి ప్రతినెలా తన సొంత నిధుల నుండి ఒక్కొక్కరికి రూ.4000/- చొప్పున పెన్షన్ అందజేస్తూ నిజమైన ప్రజా నాయకుడిగా నిలుస్తున్నారు.ప్రభుత్వ సహాయం అందే వరకు వేచి చూడకుండా తన సొంత డబ్బులతో ముందుకు వచ్చి పేదల బతుకులకు అండగా నిలవడం బొండా ఉమా సేవా దృక్పథానికి నిదర్శనం.ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ యువ నాయకులు బొండా సిద్దార్థ ని కలిసిన లబ్ధిదారులు తమ అనుభవాలను తెలియజేస్తూ భావోద్వేగానికి లోనయ్యారు, కంభంపాటి సావిత్రి మాట్లాడుతూ:- గత ఏడాది నుంచి ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు తనను ఆదుకుంటూ ప్రతి నెలా క్రమం తప్పకుండా పెన్షన్ అందజేస్తున్నారని, ఈ సహాయం తనకు జీవనాధారంగా మారిందని, ఇలాంటి నాయకుడు తమకు దొరకడం అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు.అదేవిధంగా ఎస్ డి . బషీరున్నీసా, ఎస్.కె . సుభాని గ మాట్లాడుతూ.సెంట్రల్ నియోజకవర్గంలో మాత్రమే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా కూడా ఇంత దగ్గరగా ప్రజల సమస్యలను గుర్తించి, వెంటనే స్పందించే నాయకుడు అరుదుగా కనిపిస్తారని, ముఖ్యంగా మైనారిటీల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ వారి సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న నాయకుడు బొండా ఉమామహేశ్వరరావునని, పేదల బాధను తన బాధగా భావించి, ఎప్పుడు ఎక్కడ అవసరం ఉన్నా ముందుండి సహాయం చేయడం బొండా ఉమా ప్రత్యేకత అని ఇటువంటి నాయకులను గెలిపించుకోవడం తమ అదృష్టమని, ప్రజలు కూడా ఎప్పుడు మంచి చేసే వారి వెనకే ఉంటారని రాబోయే రోజులలో కూడా వీరికి ఎల్లప్పుడూ తమ మద్దతు ఉంటుందని తెలియజేశారు.



# మద్యం సేవించి వాహనాలు నడిపితే ఇక జైలుకే

- **మద్యం సేవించి వాహనాలు నడిపిన 6 వ్యక్తులకు జైలు శిక్ష విధించిన న్యాయస్థానం వారు.**

**విజయవాడ సెంట్రల్ మే 05 (మనం న్యూస్):** విజయవాడ నగరంలో రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ఎన్టీఆర్ జిల్లా పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు వారి అదేశాల మేరకు ట్రాఫిక్ డి.సి.పి. షిరీన్ బేగం పర్యవేక్షణలో పోలీస్ అధికారులు మరియు సిబ్బంది నగరంలో వివిధ ప్రదేశాలలో మద్యం సేవించి వాహనములు నడిపే చోదకులపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరుగుతుంది. నగరంలోని 1వ, 2వ,3వ, 4వ, 5వ మరియు 6వ ట్రాఫిక్ పోలీసు వారి వారి పరిధిలోని వాహన తనిఖీలలో పట్టుబడిన 119 మంది మద్యం సేవించి వాహనములు నడిపే చోదకులను సంబంధిత న్యాయస్థానాల నందు ప్రవేశపెట్టగా న్యాయమూర్తి ఈ క్రింది విధంగా జైలు శిక్ష మరియు జరిమానా విధించడం జరిగింది. 6 మంది వ్యక్తులకు ఒకొక్కరికి రెండు రోజులు చొప్పున జైలు శిక్షా. 129 మందికి రూ..13,45,000/- జరిమాన విధించడం జరిగింది. ప్రతి రోజు ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాలు నిర్వహించి పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుంది. కాబట్టి వాహన చోదకులు ట్రాఫిక్ నియమ నిబంధనలు, మోటార్ వాహన చట్టాలను పాటిస్తూ సురక్షితంగా ప్రయాణం చేయాలని ఎన్టీఆర్ జిల్లా పోలీసులు తెలియజేస్తున్నారు.

# సేవే టీడీపీ లక్ష్యం



- **రప్పా రప్పా వైసీపీ లక్ష్యం**
- **ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షులు గద్దె అనురాధ**

**విజయవాడ తూర్పు మే 05 (మనం న్యూస్):** సేవ చేయడమే తెలుగుదేశం పార్టీ అసలు సంస్కృతి అని, వైసీపీ మాత్రం రప్పా రప్పా అంటూ విష సంస్కృతితో ముందుకు సాగుతుందని టీడీపీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షురాలు గద్దె అనురాధ స్పష్టం చేశారు. మంగళవారం 2వ డివిజన్ గుణదల పడవల రేవు సెంటర్ లో డి. శ్రీనివాస్ ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షులు గద్దె అనురాధ ప్రారంభించి మజ్జిగ పంపిణీ చేశారు ఈ సందర్భంగా అనురాధ మాట్లాడుతూ ఎండలు, వడగాల్పులతో ఇబ్బంది పడుతున్న ప్రజలకు అండగా నిలవడం టీడీపీ బాధ్యతగా భావిస్తోందన్నారు. ప్రజల కష్టసమయంలో ముందుండి సేవ చేయడం టీడీపీ నైజమని, వైసీపీ మాత్రం రప్పా రప్పా అంటూ ఆరోపణలు, బెదిరింపు రాజకీయాలతో ముందుకు సాగుతోందని విమర్శించారు.తూర్పులోని కొండ ప్రాంతాల ప్రజల చిరకాల కోరిక అయిన ఇళ్ల పట్టాల కోసం ఇప్పటికే సర్వేలు చేపట్టామని, త్వరలోనే అర్హులైన వారికి ఇళ్ల పట్టాలు అందజేస్తామని తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 2014-2019 మధ్య రాష్ట్రంలో అభివృద్ధి, సంపద సృష్టికి బాటలు వేసారని, కానీ తరువాత వచ్చిన వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రం వెనుకబడిందని విమర్శించారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో మళ్లీ అభివృద్ధి దిశగా అడుగులు పడుతున్నాయని, పరిశ్రమలను ఆకర్షించి పెట్టుబడులు తీసుకువస్తున్నామని పేర్కొన్నారు. గూగుల్, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ వంటి ప్రముఖ సంస్థలు రాష్ట్రానికి రావడం ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు విస్తరించనున్నాయని తెలిపారు. ప్రజలకు సుపరిపాలన అందిస్తున్న నాయకత్వానికి దేశవ్యాప్తంగా మద్దతు పెరుగుతోందని, అదే ప్రభావం రాష్ట్రంలో కూడా కనిపిస్తోందని ఆమె అన్నారు. చలివేంద్రం ఏర్పాటు చేసిన శ్రీనివాసరావు మరియు పార్టీ శ్రేణులను గద్దె అనురాధ అభినందించారు. ఈ కార్యక్రమంలో పి.ఈశ్వర్, దాసరి గాబ్రియేల్, ముత్యాల కృష్ణ, సుగసాని కృష్ణప్రసాద్, నాళం నరేంద్ర, పర్వతనేని రత్నశ్రీ, యలమంచిలి రాజేష్, నాగూర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల సమస్యలపై పల్లగిరి రైతులకు అవగాహన

- **గరికపాడు కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు**



**నందిగామ, మే5,( మనం న్యూస్):** నందిగామ మండలం పల్లగిరిలో గరికపాడు కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో ఎరువుల సమతుల్య వినియోగంపై అవగాహన సదస్సు నిర్వహించారు. శాస్త్రవేత్తలు భూసారం పరిరక్షణ, జీవ ఎరువుల ప్రాధాన్యత, పుట్టగొడుగుల సాగు, నేల నమూనాల సేకరణపై వివరించారు. అనంతరం అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి శిశు ఆరోగ్యంపై తల్లులకు సూచనలు ఇచ్చారు.

**చేసిన అభివృద్ధి,సంక్షేమం జనంలోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత కేడర్ దే**

**పనిచేయని వారి పదవులు ఊడతాయని అధినేత హెచ్చరించారు**

**ప్రస్తుత పరిస్థితుల్లో ప్రభుత్వ కొనసాగింపు చాలా అవసరం**

**టీడీపీ క్లస్టర్, యూనిట్ ఇన్చార్జులతో కాఫీ కబుర్లు సమావేశంలో టిడిపి వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్**

# ప్రజల మనసులు గెలవండి..మళ్లీ, మళ్లీ మనల్ని గెలిపిస్తారు




**తాడేపల్లి, మే 5, మనం న్యూస్:** మనం చేసిన అభివృద్ధి-సంక్షేమం ప్రజలకు వివరించండి.. అహంకారం వీడి సత్ప్రవర్తన, మంచి మాటలతో ప్రజల మనస్సులు గెలవండి. ప్రజలే మనల్ని మళ్లీ..మళ్లీ గెలిపిస్తారని తెలుగుదేశం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ కేడర్కు దిశానిర్దేశం చేశారు. ఉండవల్లి నివాసంలో టిడిపి క్లస్టర్, యూనిట్ ఇన్చార్జులతో నిర్వహించిన కాఫీ కబుర్లు కార్యక్రమంలో నారా లోకేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... ఙూతెలుగుదేశం పార్టీ లీడర్లు, కేడర్ సమన్వయం చేసుకుంటూ అనునిత్యం ప్రజలతో మమేకం కావడం ముఖ్యం... గత ఎన్నికల్లో గొడ్డలి పార్టీ 151 నుంచి 11సీట్లకు దిగజారడానికి వారి అహంకారమే కారణం. ఎట్టి పరిస్థితుల్లో అహంకారం, దర్పం ప్రదర్శించకుండా ప్రజలతో గౌరవప్రదమైన భాషలో మాట్లాడి వారి మనసులు గెలవండి... ఙూ అని సూచించారు.

## అభివృద్ధి-సంక్షేమంలో మనమే ఫస్ట్

ఙూప్రస్తుతం దేశంలో రూ.4వేల పెన్షన్ ఇస్తున్న రాష్ట్రం మన ఆంధ్రప్రదేశ్ మాత్రమే... తల్లికి వందనం పథకం కింద చదువుకునే పిల్లలందరికీ రూ.15వేల చొప్పున ఇస్తున్న రాష్ట్రం కూడా మనదే. ఉచిత బస్సు, ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకాలను అమలు చేస్తున్నాం. ఆటోడ్రైవర్ల సేవలో, మత్స్యకార భరోసా వంటి పథకాలను కూడా ఇస్తున్నాం. పోలవరం పూర్తి కావస్తోంది. అభివృద్ధి జోరుగా సాగుతోంది. ఇటువంటి పరిస్థితుల్లో ప్రభుత్వ కొనసాగింపు చాలా అవసరం. ఙూ అని పేర్కొన్నారు.

## సానుకూల దృక్పథమే గెలుపు సూత్రం

నెగిటివ్ ఆలోచనలు వద్దు, సానుకూల దృక్పథంతో పనిచేయడంలో మన అధినేత చంద్రబాబు గారిని ప్రతిఒక్క కార్యకర్త ఆదర్శంగా తీసుకోవాలి. ఎన్నికల్లో ప్రతిఓటు కీలకమే... తాజాగా జరిగిన తమిళనాడు ఎన్నికల్లో ఒక్కఓటుతో గెలిచిన ఎమ్మెల్యే కూడా ఉన్నారు. ఈ విషయాన్ని గుర్తుపెట్టుకునికేడర్ పనిచేయాలి. పార్టీలో శిక్షణాతరగతులు నిరంతరం కొనసాగుతాయి. ఏడాదిలో 300రోజుల పాటు మండల, క్లస్టర్, యూనిట్ ఇన్ చార్జిలకు తరగతులు నిర్వహిస్తాం. తెలుగుదేశం పార్టీ ఆరు శాసనాల్లో కార్యకర్తే అధినేత ఒకటి. చంద్రబాబు వద్ద ఇప్పుడు కోటరీలు లేవు, సామాన్య కార్యకర్త సైతం నేరుగా అయనను కలిసి సమస్యలు చెప్పుకునే అవకాశం ఉంది. ప్రతివారం చంద్రబాబు గారైనా, తానైనా కేంద్ర కార్యాలయంలో కేడర్ కు అందుబాటులో ఉంటాం.మై టిడిపి యాప్ లో టాప్ -10 కేడర్ తో ప్రతి మూడునెలలకోసారి కలుస్తా. రాజకీయ పార్టీల చరిత్రలో ఇదివరకెన్నడూ లేనివిధంగా మండల పార్టీ అధ్యక్షురాలు, క్లస్టర్ ఇన్ చార్జిలకు పొలిట్ బ్యూరోలో స్థానం కల్పించాం. ప్రతి నాయకుడి పనితీరును అధినేత చంద్రబాబు గారు ప్రతి మూడునెలల కోసారి సమీక్షిస్తారు, పనిచేయకపోతే పదవులు పోతాయని నిర్మొహమాటంగా మాతో చెప్పారు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని అందరూ పనిచేయాలి.

## తెలుగుదేశంలో వ్యక్తులు కాదు... పార్టీ శాశ్వతం

తెలుగుదేశంలో వ్యక్తులు శాశ్వతం కాదు... పార్టీ శాశ్వతం. పార్టీలో ఈరోజు నాకు ఎవరితో విభేదాలు లేవు. సమస్య ఉన్నవారిని పిలిచి వ్యక్తిగతంగా మాట్లాడి పరిష్కరిస్తున్నా. ఏవైనా సమస్యలుంటే అంతర్గత వేదికలపై మాట్లాడి పరిష్కరించుకోవాలి. ప్రజల్లో పార్టీ ఇమేజ్ కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటివరకు సుమారు 50 నియోజకవర్గాల్లో పర్యటించి, కార్యకర్తలను కలుసుకున్నా. 2027లోగా రాష్ట్రంలో అన్ని నియోజకవర్గాల్లో పర్యటిస్తా. పార్టీ కేడర్ పై పెట్టిన 80 శాతం అక్రమ కేసులు ఇప్పటికే తొలగించాం, మిగిలినవి కూడా తీసేస్తాం. ఉపాధి హామీ పెండింగ్ బిల్లులన్నీ క్లియర్ చేస్తాం. వివిధ కారణాలతో నాయకత్వంపై అలిగి ఇంట్లో పడుకోవడం వల్ల అంతిమంగా పార్టీ నష్టపోతుంది.

## పనిచేసేవారికి సముచిత స్థానం

చంద్రబాబు గారు, నేను పర్యటనలకు మా సొంత వాహనాలు వినియోగిస్తున్నాం. వ్యక్తిగత విదేశీపర్యటనలు మా సొమ్ముతోనే వెళుతున్నాం. మేం జవాబుదారీగా ఉంటున్నాం. కానీ ప్రత్యర్థులు తప్పుడు ప్రచారం చేస్తున్నారు. వారి ఫేక్ ప్రచారాన్ని మనం వాస్తవ సమాచారంతో వెంటనే తిప్పికొట్టాలి. సోషల్మీడియాలో ఏది నిజమో, ఏది అబద్ధమో తెలియనంతగా ఫేక్ ప్రచారం జరుగుతున్న ఈ సమయంలో ప్రతి కార్యకర్త అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాల్సిన అవసరం ఉంది. కార్యకర్తలు వివిధ పనుల కోసం ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లినపుడు గౌరవంగా వ్యవహరించాలని ఆదేశాలిస్తాం. దీర్ఘకాలంగా అధికారంలో కొనసాగేందుకు బిజెపి అమలుచేస్తున్న విధానాలను అధ్యయనం చేస్తున్నాం. మన పార్టీలో మై టిడిపి యాప్ మాదిరిగానే బిజెపిలో సరళ్ యాప్ ఉంది. కేంద్రమంత్రి నుంచి సామాన్య కార్యకర్త వరకు వారు చేసే రోజువారీ పనిని అందులో అప్ లోడ్ చేయాల్సి ఉంటుంది. పనిచేసే ప్రతీ ఒక్కరినీ గుర్తించి సముచిత స్థానం కల్పిస్తాంఙూ అని లోకేష్ భరోసా ఇచ్చారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ప్రతిభకు పూల మాల వేసి ఘన సన్మానం చేసి, విద్యార్థులకు కాలేజ్ బ్యాగులు, వాటర్ బాటిల్స్, స్వీట్స్ ను తన సొంత నిధులతో అందజేశారు. ఎమ్మెల్యే బోండా ఉమా



**విజయవాడ సెంట్రల్ మే 05 (మనం న్యూస్ ):** మంగళవారం సింగ్నగర్లోని సెంట్రల్ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే ప్రభుత్వ విప్, బొండా ఉమామహేశ్వరరావు ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ ఇటీవల నిర్వహించిన 10వ తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ఘనంగా అభినందించి సన్మానించారు. 586 మార్కులతో న్యూ రాజరాజేశ్వరి పేట విద్యార్థినిద్రాక్షాయణి రికార్డు సృష్టి బొండా ఉమామహేశ్వరరావు 10,000 వేల రూపాయల బహుమానం.మెరుగైన ఫలితాలతో ప్రభుత్వ పాఠశాలల ప్రతిష్ట పెంచిన 6 గురు విద్యార్థులకు 5,000 వేల చొప్పున బహుమానం అందజేసిన - సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు ఈ సందర్భంగా మాట్లాడుతూ:- కేర్ షేర్ పాఠశాలకు చెందిన విద్యార్థిని ద్రాక్షాయణి (586) మార్కులు సాధించి నియోజకవర్గంలో అత్యధిక మార్కులు సాధించడం విశేషమని ప్రత్యేకంగా అభినందించారు. అలాగే ఏకేటీపీ పాఠశాల నుండి రామ్ చరణ్ (583), ముత్యాలంపాడు (581), ప్రసన్న కుమారి (580), లోహిత్ (584) తదితర విద్యార్థులు కూడా అద్భుతమైన ఫలితాలు సాధించినందుకు ప్రశంసలు అందుకున్నారు, ఈ ఫలితాలు ప్రభుత్వ పాఠశాలల సామర్థ్యాన్ని, విద్యార్థుల ప్రతిభను స్పష్టంగా ప్రతిబింబిస్తున్నాయని అన్నారు. ద్రాక్షాయణి తల్లిదండ్రులు కూలి పనులు చేస్తూ తమ కుమార్తె చదువుకు ప్రాధాన్యత ఇవ్వడం అభినందనీయమని పేర్కొంటూ, ఆమె భవిష్యత్తు విద్యాభ్యాసానికి వ్యక్తిగతంగా రూ.10,000 ఆర్థిక సహాయం ప్రకటించారు, అవసరమైతే ఎప్పుడైనా తనను సంప్రదించవచ్చని, చదువు కోసం ఎలాంటి సహాయం కావాలన్నా అందిస్తానని హామీ ఇచ్చారు.ప్రైవేట్ మరియు కార్పొరేట్ పాఠశాలల్లో లక్షల రూపాయల ఫీజులు చెల్లించి చదువుతున్న విద్యార్థులతో సమానంగా, కొన్ని సందర్భాల్లో మరింత మెరుగైన మార్కులు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు సాధించడం నిజంగా గర్వకారణమని తెలిపారు. ఇది ప్రభుత్వ పాఠశాలలలో అందిస్తున్న నాణ్యమైన విద్య, విద్యార్థుల కృషి, టీచర్ల అంకితభావానికి ప్రతీక అని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు ఇప్పుడు నాణ్యతలో ఎలాంటి తేడా లేకుండా విద్యార్థులను ఉన్నత స్థాయికి తీసుకెళ్తున్నాయని పేర్కొన్నారు.ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని పాఠ్యపుస్తకాలు, నోటుబుక్స్, యూనిఫామ్స్, బ్యాగులు, షూస్ వంటి అవసరమైన అన్ని సదుపాయాలను ఉచితంగా అందిస్తున్నదని, అలాగే పౌష్టికాహారంతో కూడిన మధ్యాహ్న భోజనం ద్వారా విద్యార్థుల ఆరోగ్యాన్ని కాపాడుతున్నదని వివరించారు. తల్లికి వందనం వంటి పథకాల ద్వారా తల్లుల ఖాతాల్లో నేరుగా ఆర్థిక సహాయం జమ చేస్తూ కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నామని తెలిపారు. విద్యార్థుల అభివృద్ధి కోసం ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తూ, ప్రతి విద్యార్థి భవిష్యత్తును బలోపేతం చేసే దిశగా కృషి చేస్తోందని పేర్కొన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో బీఈడీ అర్హత కలిగిన ప్రొఫెషనల్ టీచర్లు మాత్రమే బోధన నిర్వహిస్తారని, వారికి సబ్జెక్ట్పైపూర్తి పట్టు ఉండటం వల్ల విద్యార్థులకు నాణ్యమైన బోధన అందుతోందని చెప్పారు. టీచర్లు తమ సొంత పిల్లలకన్నా ఎక్కువ ప్రేమతో, బాధ్యతతో విద్యార్థులను ముందుకు నడిపిస్తున్నారని, వారి కృషి వల్లే ఈరోజు మంచి ఫలితాలు సాధ్యమయ్యాయని కొనియాడారు.విద్యార్థుల విజయమే ప్రభుత్వం మరియు టీచర్లకు నిజమైన ప్రతిఫలమని, వారి నుంచి ఎటువంటి ఆర్థిక లాభం ఆశించడం లేదని స్పష్టం చేశారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు పెట్టుకుని కష్టపడి చదివితే ఐఏఎస్, ఐపీఎస్, గ్రూప్-1 అధికారులు, డాక్టర్లు, ఇంజనీర్లు వంటి ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చని సూచించారు. రేపటి రోజుల్లో మీరు ఏ రంగంలో ఉన్నా, సమాజానికి ఉపయోగపడే వ్యక్తులుగా ఎదగాలని, దేశ భవిష్యత్తు మీ చేతుల్లోనే ఉందని స్పష్టంగా చెప్పారు. విద్యార్థులు ఇంటర్మీడియట్, ఇంజనీరింగ్, మెడిసిన్ వంటి ఉన్నత విద్యల్లో ముందుకు సాగాలని, కష్టపడి చదివితే ఏ పాఠశాల లేదా కాలేజీ అయినా విజయాన్ని సాధించవచ్చని సూచించారు. క్రమశిక్షణ, శ్రద్ధ, పట్టుదలతో చదువుకుంటే ప్రతి విద్యార్థి తన లక్ష్యాన్ని సాధించగలడని, తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చాలని పిలుపునిచ్చారు, సమాజానికి ఉపయోగపడే పౌరులుగా ఎదిగి ప్రజా ప్రయోజనానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో :- ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ఘంటా కృష్ణమోహన్, టిడిపి రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి దాసరి ఉదయశ్రీ, ఎన్టీఆర్ జిల్లా పార్లమెంటు కార్యదర్శి . గౌసియా, పైడి శ్రీను, ఫర్వీన్, దొండపాటి సుల్తానా, గౌసియా, ప్రభుత్వ పాఠశాలల విద్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు...

# పదవ తరగతిలో 596 మార్కులతో కొల్లా శ్రీవల్లి సాధించిన ఉత్తమ ఫలితం జగ్గయ్యపేటకే గర్వకారణం

**కొల్లా శ్రీవల్లి అభినందన సభలో ఎమ్మెల్యే శ్రీ రామ్ రాజగోపాల్**


జగ్గయ్యపేట మే 0 5 మనం న్యూస్ః 596 మార్కులతో కొల్లా శ్రీవల్లి సాధించిన విజయం జగ్గయ్యపేట విద్యార్థులందరికీ ఆదర్శంగా నిలుస్తుందని రాష్ట్రస్థాయిలో నాలుగవ ర్యాంక్ తో అటు పట్టణ చరిత్రలోనే అత్యుత్తమ ఫలితం సాధించిన కొల్లా శ్రీవల్లి జగ్గయ్యపేటకు గర్వకారణమని శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ అభినందించారు. జగ్గయ్యపేటకు చెందిన చేగు విద్యాలయం విద్యార్థిని కొల్లా శ్రీవల్లి పదవ తరగతి పరీక్షల్లో 596 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో 4వ ర్యాంక్తో పాటు పట్టణ చరిత్రలోనే అత్యుత్తమ ఫలితాన్ని నమోదు చేసింది. ఈ సందర్భంగా జే ఆర్ సి విద్యాసంస్థల ఆధ్వర్యంలో కొల్ల శ్రీవల్లి కి ఘన సన్మానం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ మాట్లాడుతూ, శ్రీవల్లి సాధించిన విజయం విద్యార్థులందరికీ ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఆమె తల్లిదండ్రులు, చేగు విద్యాలయం యాజమాన్యం మరియు అధ్యాపకులను అభినందించారు. శ్రీవల్లి, పట్టణంలోని ప్రముఖ కళాశాల జే ఆర్ సి వైస్ ప్రిన్సిపాల్ కే ఎన్. రమేష్ మరియు అనూజ దంపతుల కుమార్తె కావడం విశేషం. కుటుంబం, పాఠశాల, క్రమశిక్షణ - ఈ మూడు కలిసి వచ్చినప్పుడు అద్భుత ఫలితాలు సాధ్యమవుతాయని కార్యక్రమంలో పలువురు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ రంగాపురం నరసింహారావు, సెక్రటరీ కరెస్పాండెంట్ పెనుగొండ వెంకట్ రాజీవ్, యాజమాన్య సభ్యులు ఈశ్వరయ్యశెట్టి, ఉదయభాస్కర్, కొత్తమాసు మల్లిఖార్జునరావు, రాయపూడి నరసింహారావు, అబ్బులు, జల్లా తిరుపతిరావు, సుధీర్, రాజు, నారాయణరావు పాల్గొన్నారు. అధ్యాపకులు, విద్యార్థులు భారీగా హాజరై శ్రీవల్లిని అభినందించారు.



# ప్రభుత్వ అధికారిక ధృవీకరణకు ప్రతీకగా పట్టాదారు పాసుబుక్స్

**ఎమ్మెల్యే వసంత**

మైలవరం మే 05 మనం న్యూస్ః ప్రభుత్వ అధికారిక ధృవీకరణకు ప్రతీకగా పట్టాదారు పాస పుస్తకాలు నిలుస్తున్నాయని ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు. స్థానిక మండలం గణపవరంలో 'మీ భూమి - మీ హక్కు రీ సర్వే పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో వసంత వెంకట కృష్ణప్రసాదు పాల్గొన్నారు. కూటమి నేతలతో కలిసి పాసు పుస్తకాలు రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ రీ సర్వే ద్వారా భూములపై స్పష్టమైన హక్కులు రైతులకు కల్పించడం కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. ప్రభుత్వ రాజముద్రతో ఇచ్చే పాస్ పుస్తకాలు రైతులకు భద్రత, నమ్మకం కలిగిస్తాయని తెలిపారు. గత వైసీపీ పాలనలో రైతుల ఆత్మాభిమానాన్ని దెబ్బతీస్తూ అహంకారంతో కూడిన విధానంతో తమ వ్యక్తిగత ఫోటోలను ప్రచురించి రైతులకు పాస్ పుస్తకాలు ఇచ్చారన్నారు. కానీ కూటమి ప్రభుత్వంలో రైతుల ఆత్మ అభిమానానికి ప్రాధాన్యతిస్తూ స్పష్టమైన వివరాలతో కూడిన రాజముద్రతో కూడిన పట్టాదార్ పాస్ పుస్తకాలు ఇవ్వడం ప్రభుత్వ ప్రజాస్వామ్య పాలనకు నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, అధికారులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# లోకేశ్ గారూ న్యాయం చేయండి

**వృద్ధ దంపతులు ఆవేదన**

జి.కొండూరు,మే5,(మనం న్యూస్)ః జి.కొండూరు ఎమర్వో కార్యాలయం ఎదుట కుంటముక్కలకు చెందిన వృద్ధ దంపతులు మంగళవారం నిరసన చేపట్టారు. వారు మంత్రి లోకేశ్ ఫొటోతో బైఠాయించి తమ గోడు వెల్లబోసుకున్నారు.భూ వివాద విషయంలో కాళ్లు అరిగేలా కార్యాలయాల చుట్టూ తిరిగినా న్యాయం దక్కడంలేదన్నారు. 5 నెలలుగా ప్రతి సోమవారం కలెక్టరేట్ పిజిఆర్ఎస్ లో సమస్య విన్నవించినా పరిష్కారం కావడం లేదని ఆరోపించారు.తమకు న్యాయం జరిగే వరకు పోరాడతామని, లోకేశ్ స్పందించాలని కోరారు.



# పాఠశాలల ప్రారంభం నాటికి పెండింగ్ పనులు పూర్తి చేయాలి

**ఎంఈవో సుధాకర్**

విస్సన్నపేట,మే5,(మనం న్యూస్)ః విస్సన్నపేట మండల వనరుల కేంద్రంలో మన బడి - మన భవిష్యత్తు 2వ దశ పనులు జరుగుతున్న పాఠశాలల హెచ్ఎం,సిఆర్పి కార్యాలయ, ఇంజినీరింగ్ సిబ్బందితో ఎంఈవో సుధాకర్ సమావేశం నిర్వహించారు. పెండింగ్లో ఉన్న అన్ని పనులు పాఠశాలల ప్రారంభం నాటికి పూర్తి చేయాలని ఆయన చెప్పారు. పనులలో నాణ్యత, ప్రమాణాలు, నిబంధనల విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థుల నమోదు పెంచాలన్నారు.



# మాధవరంలో సిఎం చంద్రబాబు పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ లక్ష్మీశా

ఏ.కొండూరు,మే5,(మనం న్యూస్)ః ఏ.కొండూరు మండలం మాధవరంలో ఈ నెల 9న సిఎం చంద్రబాబు పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో సిపి ఎస్వీ రాజశేఖర్ బాబు, కలెక్టర్ లక్ష్మీశా మంగళవారం సిఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించారు. అధికార యంత్రాంగం అప్రమత్తమై సిఎం పర్యటనను విజయవంతం చేయాలని సిపి, కలెక్టర్ కోరారు. 25 ఏళ్లుగా ఈ ప్రాంతానికి ఏ సీఎం రాలేదని గ్రామస్థులు తెలిపినట్లు కలెక్టర్ స్పష్టం చేశారు. చంద్రబాబు రానుండటంతో గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు.

